# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

జగన్ అర్జునుడు కాదు, అక్రమార్జనుడు. పులివెందుల కుటుంబ పంచాయతీని రాష్ట్రసమస్య చేయాలనుకుంటున్నాడు. మరో రెండునెలల్లో సైకోని ఇంటికి పంపాల్సిందే. నా తెలుగింటి ఆడపడుచులు నావెంట ఉంటే ఈ ప్రపంచంలో ఎవరినైనా ఎదిరించి జయిస్తా. మీరు తలుచుకుంటే విజయాన్ని ఆపే దమ్ము ఎవరికీ లేదు.

-చంద్రబాబునాయుడు

## నేటి నుంచి 'నిజం గెలవాలి'

నాలుగు రోజులు భువనేశ్వరి పర్యటన

8

## ఓటరు తుది జాబితాలోనూ తప్పులు

సరిదిద్దాలని ఎన్నికల సంఘానికి షరీఫ్ లేఖలు

10

## పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

11

# జనం నొక్కే బటన్‌తో జగన్ ఇంటికే



మాడుగుల సభలో మండిపడ్డ చంద్రబాబునాయుడు

- వివరాలు 4.5 లో...

23

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



గవర్నర్ ప్రసంగంలో విద్య, వైద్యం అన్న మాటలు రాగానే టీడీపీ సభ్యులు పారిపోయారు. మేనిఫెస్టోను అమలు చేసిన వ్యక్తి జగన్: మంత్రి చెల్లుబోయిన

ప్రథమపౌర పలకమీద
అబద్ధాల అక్షరాలు..
నిలకడగా నిజముదెల్పు
ఓటు బుక్కు ఫలితాలు!!

నచ్చినట్టు స్క్రిప్ట్ రాసి,
నచ్చకున్న చదివించి,
నెగ్గలేదు వైసీపీ..
నూకలింక చెల్లిపోవు!!

విద్యా వైద్యంమ్మీదా
వైసీపీ రాజకీయం..?
పరదాలను తొలగిస్తే
కుతంత్రాల విధానం..!

కిందపడిన మీదమాట
మానదింక జగనుమూక..!
ఫలితాలను తిప్పిరాసి
వెంప వెళ్లు మనేదాక!!

-మహాదేవ

## అబద్ధాలు వినలేకపోతున్నాం..

- అసెంబ్లీ నుండి టీడీపీ సభ్యుల వాకౌట్
- గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై అభ్యంతరం
- సార్.. మీతో అబద్ధాలు చెప్పిస్తున్నారంటూ నిరసన
- నినాదాల మధ్యే ప్రసంగాన్ని కొనసాగించిన గవర్నర్

7



## జగన్‌కు ఇవే చివరి సమావేశాలు

- అచ్చెన్నాయుడు

## అసెంబ్లీకి వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎక్కడిది

- బాలకృష్ణ ఆగ్రహం

8

## అంకెల గారడీ, అసత్యాలు, అర్ధసత్యాలే!

- నిస్సిగ్గుగా గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన జగన్‌రెడ్డి
- వైఫల్యాలను మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం
- గవర్నర్ వ్యవస్థ అపహాస్యం
- అభూతకల్పనతో ప్రజలను మోసగించే యత్నం
- గవర్నర్ ప్రసంగంపై టీడీపీ సభ్యుల ఆగ్రహం

- వివరాలు 6,7లో...

# అర్జునుడు కాదు.. అక్రమార్జనుడు

జగన్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన చంద్రబాబు





2

చైతన్యరథం

# జగన్‌రెడ్డి అర్జునుడు కాదు.. అక్రమార్జనుడు

- పులివెందుల కుటుంబ పంచాయతీని.. రాష్ట్ర సమస్య చేస్తారా
- కేసుల నుండి బయటపడేందుకు చనిపోయిన తండ్రి పేరును ఛార్జి షీట్‌లో పెట్టించిన ఘనుడు జగన్
- వైఎస్ పేరును ప్రధాన ముద్దాయిగా చేర్చాలని అఫిడవిట్ వేశావా.. లేదా జగన్?
- బెయిల్ కోసం నాడు సోనియాతో బేరాలాడాడు
- జగన్ పాలనలో ప్రజలు మరింత పేదలయ్యారు
- జలగలా ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నాడు
- చింతలపూడి రా... కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు



చింతలపూడి: సీఎం జగన్ తనను తాను అర్జునుడితో పోల్చుకుంటున్నాడు.. అయితే జగన్ ముమ్మాటికీ అక్రమార్జనుడేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు. పులివెందుల కుటుంబ పంచాయతీని రాష్ట్రసమస్యగా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసుల నుండి బయటపడేందుకు చనిపోయిన తండ్రి పేరును ఎఫ్ఐఆర్‌లో పెట్టించిన ఘనుడు జగన్ అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన రా...కదలిరా బహిరంగ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ చాలాసార్లు చింతలపూడి వచ్చాను...కానీ ఈ సారి సభ ఎంతో మధురమైన జ్ఞాపకంలా నిలిచిపోతుందన్నారు. చింతలపూడిసభ చూస్తుంటే... గెలిచేది మనమే...ఇందులో అనుమానం లేదనిపిస్తోంది. మరో రెండునెలల్లో సైకోని ఇంటికి పంపాల్సిందే. నా తెలుగింటి ఆడపడుచులు నావెంట ఉంటే ఈ ప్రపంచంలో ఎవరినైనా ఎదిరించి జయిస్తా. రాష్ట్రంలోని యువత మొత్తం తెలుగుదేశం, జనసేనలోనే ఉన్నారు. మీరు తలుచుకుంటే విజయాన్ని ఆపే దమ్ము ఎవరికీ లేదు. రాబోయే ఎన్నికల్లో మనం గెలవాల్సిన అవసరం ఉంది. ఈ గెలుపు మనకోసం కాదు. ఒక కుటుంబ పెద్ద తాగుబోతు అయితే ఆకుటుంబం చితికిపోతుంది. రాష్ట్ర పెద్ద సైకో అయితే ఆ రాష్ట్రం సర్వనాశనం అవుతుంది. అదే మన రాష్ట్రంలో జరిగింది. జగన్ రెడ్డి మన రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశాడు. జగన్ రెడ్డి దిగిపోవడం కాదు..ప్రజలే జగన్ రెడ్డిని ఇక ఎంతమాత్రం భరించే స్థితిలో లేరు. ప్రజలే జగన్ రెడ్డిని ఇంటికి పంపుతారు. యువత జీవితాలను నాశనం చేశాడు. రాష్ట్ర ప్రజలను రూ.12 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడు. జగన్‌రెడ్డి నాశనం చేసిన రాష్ట్రాన్ని పున:నిర్మించుకోవడంలో మీ అందరి సహకారం కావాలి. మీరందరు తోడుగా ఉంటే అ బాధ్యత నేను తీసుకుంటాని చంద్రబాబు అన్నారు.

## జలగలా ప్రజల రక్తాన్ని తాగుతున్న జగన్

ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు తిరిగి కోలుకోలేనంతగా నష్టపోయారు. ఇచ్చేది పదయితే దోచుకునేది తొంభై. తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచాడు. జగన్ అనే జలగ అన్నిరకాల బాదుళ్లతో ప్రజల రక్తం తాగుతున్నాడు. జగన్‌రెడ్డి పంచభూతాలను మింగేసే అక్రమార్జునుడు. నా జీవితంలో ఇంతటి అక్రమార్జునుడి చూడలేదు. విద్యుత్ వినియోగదారులపై రూ.64 వేల కోట్ల భారాలు మోపాడు. జగన్ అనే జలగ ఏడాదికి రూ.54 వేల రూపాయలు మద్యం తాగేవారి నుంచి దోచేస్తున్నాడని చంద్రబాబు దుయ్యబట్టారు

## నిత్యావసర సరుకుల ధరలన్నీ పెరిగాయి

నాడు పెట్రోల్ రూ.76 ఉంటే నేడు రూ.111, నాడు డీజీల్ రూ.70 ఉంటే రూ.99, నాడు బియ్యం రూ.40ఉంటే నేడు రూ.56, నాడు కందిపప్పు రూ.87 ఉంటే నేడు రూ.160, నాడు చింతపండు రూ.120 ఉంటే నేడు రూ.240, నాడు వంటనూనె రూ.60 ఉంటే నేడు రూ.120, నాడు పంచదార రూ.26 ంటే నేడు రూ.45, నాడు గ్యాస్ సిలెండర్ రూ.726 నేడు ఇప్పుడు రూ.1175, నాడు కరెంటు బిల్లు రూ.200 ఉంటే నేడు రూ.1000, నాడు మద్యం క్వార్టర్ రూ.60 ఉంటే నేడు రూ.200, నాడు కేబుల్ టీవీ రూ.149 ఉంటే నేడు రూ.350 చేశారు. జగన్ రెడ్డి ధరల బాదుడుతో ఒక్కో ఇంటిపై దాదాపు రూ.8 లక్షల భారం పడింది. ఇవి కాకుండా ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్లు అప్పు చేశాడు. జగన్ రెడ్డి జైలుకెళ్లతాడు. ఈ అప్పు కూడా మనపైనే పడుతుంది. కరెంటు ఛార్జీలు పెరగడంతో కరెంటుపై ఆధారపడి ఉత్పత్తి అయ్యే ప్రతీ వస్తువు రేటు పెరిగింది. ఆ మేరకు ఆ భారం మనపైనే పడుతుందని చంద్రబాబు అన్నారు.

## సామాన్యుడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు

తెలుగుదేశం ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ 5 వేలుకు అమ్ముతున్నారు. నేడు ఇసుక బంగారమైపోయింది. కేజీల లెక్కన అమ్ముతున్నారు. ఇసుక నిలుపుదల చేయడంతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు దెబ్బతిన్నారు. నేడు సామాన్యుడు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలమయమే. రోడ్లకెందుకు బటన్ నొక్కలేదని జగన్‌రెడ్డి అడిగితే సమాధానం చెప్పే పరిస్థితిలో లేడు. రాష్ట్రానికి సంపద సృష్టించాలి. రాష్ట్రానికి ఆదాయం పెంచాలంటే అమరావతి లాంటి రాజధానిని కట్టాలి. అమరావతికి రైతులు 33 వేల ఎకరాలు ఇస్తే దాన్ని నాశనం చేశాడు. రాజధానిని నాశనం చేయడంతో ప్రజలకు చెందాల్సిన లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. ప్రజలు అప్పుల పాలయ్యారు. పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమికొట్టారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని చంద్రబాబు విమర్శించారు.

## పోలవరం ఏపీకి వరం

పోలవరాన్ని విభజన చట్టంలో చేర్చడానికి ఎంతో కష్టపడ్డాం. అది మనమేసాధించాం.పోలవరం ముంపునకు గురయ్యే 7మండలాలను రాష్ట్రంలో కలపడానికి ఎంతో పోరాటంచేశాం. పోలవరం జాతీయ ప్రాజెక్టును త్వరిగా గతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో వారం వారం పోలవరం కార్యక్రమం పెట్టుకుని 72 శాతం పూర్తి చేశాం. పట్టిసీమను ఒక్క ఏడాదిలో పూర్తిచేసి ఆ నీటిని కృష్ణాడెల్టాకు ఇచ్చినపార్టీ తెలుగుదేశం.పోలవరం పూర్తి చేసి ప్రతీ ఎకరాకు నీళ్లుఇవ్వాలని నేను కలలుకన్నాను. చింతలపూడి సభ వేదికపై నుంచి అడుగుతున్నా. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి జగన్‌రెడ్డి కారణం కాదా? జగన్ చేతకానితనంతో 2024కు కాదుకదా పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో అర్థంకాని పరిస్థితికి తెచ్చారు. అయినా పర్వాలేదు. తెలుగు దేశం-జనసేన ప్రభుత్వం వచ్చినవెంటనే కేంద్రం సహకారం తీసుకుని పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యతను నేను తీసుకుంటా. రూ.4,900కోట్లు ఖర్చు చేసి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే నూజివీడుతో సహా చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయి. రాబోయే ప్రభుత్వంలో చింతలపూడిని పూర్తిచేసి ప్రతీ ఎకరాకు నీళ్లేచ్చే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## పామాయిల్ రైతును ఆదుకుంటా

చింతలపూడిలో పామాయిల్‌ను ఎక్కువగా సాగు చేస్తారు. ఈ పంటను మొట్టమొదటగా ఇక్కడ తీసుకొచ్చింది నందమూరి తారక రామారావు. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మలేషియా నుంచి పామాయిల్ మొక్కలు తీసుకొచ్చి ఇక్కడ సాగు మొదలు పెట్టారు. నాడు ఒక మొక్కకు రూ.40లు సబ్సిడీ ఇచ్చాం. పురుగుమందులు, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చాం.నేడు జగన్‌రెడ్డి సబ్సిడీలన్నీ ఎత్తేశాడు. ఒకప్పుడు పామాయిల్ టన్నుకు రూ.18 వేలు వస్తే నేడు రూ.12 వేలు కూడా ఆదాయం వచ్చే పరిస్థితి లేదు. మార్కెట్‌లో ధర తగ్గినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ద్వారా రైతులను ఆదుకున్నాం. చింతలపూడిలో పామాయిల్, ఆక్వా పంటలు దెబ్బతిన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పామాయిల్ రైతులును ఆదుకుంటాం. ఆక్వాకు యూనిట్‌కు రూ.1.50పైసలకే కరెంటు ఇచ్చి ఆక్వాను ఆదుకుంటాం. మామిడి రైతులను ఆదుకునేం దుకు ప్రాసెసింగ్ యూనిట్ తీసుకొస్తాం. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నీళ్లిస్తే ఇక్కడి రైతులు వాణిజ్య పంటలు వేసి ఎంతో అభివృద్ధి చెందుతారని చంద్రబాబు చెప్పారు.

## యువతతో నేను నడుస్తా

ప్రతీ రాజకీయ నాయకుడు ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలో ఆలోచించాలి. అంతేకానీ, ముద్దులు పెట్టి,లేనిపోని హామీలుఇచ్చి మోసం చేసే నాయకులను నమ్మకూడదు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే నేడు దేశానికే తలమానికంగా మారింది. ఐటీ, ఇంజనీరింగ్ కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాం. నేడు ఏ దేశానికి వెళ్లిన తెలుగు బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఎంతో సంతృప్తిగా ఉంది. యువతను ప్రోత్సహిస్తే ఏదైనా సాధించగలరు. యువతతో నేను నడుస్తా...వారికి అండగా నిలబడతా. సూపర్ సిక్స్ ద్వారా సంవత్సరానికి 4లక్షలు... ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. జగన్‌రెడ్డి యువకులకు ఉద్యోగాలు ఇచ్చానంటాడు. ఏంఉద్యోగాలు ఇచ్చాడో ఒకసారి మీరు ఆలోచించుకోవాలి. నేను ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే...జగన్‌రెడ్డి మద్యం షాపులో, ఫిష్ మార్టుల్లో ఉద్యోగాలు ఇచ్చాడు. జగన్‌రెడ్డి యువతను హోటల్లో సర్వర్లుగా చేయాలనుకుంటే, యువతను ఐటీ ఇంజనీర్లుగా, పారిశ్రామికవేత్తలుగా చూడాలన్నది నా ఆకాంక్ష అని చంద్రబాబు అన్నారు.

## జగన్‌ను ఇంటికి పంపే శక్తి మహిళలకు ఉంది

ఆడబిడ్డలు కూడా మగవారితో సమానంగా చదువుకోవాలని నాడు పద్మావతి యూనివర్శిటీ స్థాపించిన మహనీయుడు ఎన్టీఆర్. ఆయన ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. ఆ తర్వాత నేను వచ్చి డ్వాక్రా సంఘాలు స్థాపించి ఆడబిడ్డల సత్తాను ప్రపంచానికి చూపించాం. నాడు ఆడబిడ్డలు చంకలో పుస్తకాలు పెట్టుకుని చదువుకోవడానికి వెళుతుంటే అందరూ ఎగతాళి చేశారు. కానీ నేడువారే కుటుంబాలను నడిపి, మగవారికి ఆర్థిక సహాయం చేసే స్థితికి ఎదిగారు. ఆడబిడ్డలను సమానంగా చదివిస్తేవారు ఎన్నో అద్భుతాలు సాధిస్తారని ఉద్యోగాలు, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం.వరకట్నం పోయి రివర్స్ కట్నం వచ్చిందంటే అది తెలుగుదేశం కృషే. జగన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల జరిగిన నష్టాన్ని లెక్కవేసి జలగన్నకు లేఖలు రాయాలని మహిళలను కోరుతున్నా. ఎన్నికల్లో బటన్ నొక్కి జగన్ రెడ్డిని ఇంటికి పంపగల శక్తి మహిళలకు ఉంది. తెలుగు ఆడబిడ్డలను ఇంటికి లక్ష్మీదేవీలుగా తయారుచేసే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటుంది. మహిళలకు ఏ ప్రభుత్వం మేలు చేస్తుందో మీరే బేరీజు వేసుకోవాలని చంద్రబాబు సూచించారు.

## తన తండ్రిని చంపారన్న వారికే రాజ్యసభ

2004లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తండ్రి పదవిని అడ్డంపెట్టుకుని జగన్‌రెడ్డి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డాడు. రూ.43వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. కానీ, తండ్రి పోయిన తర్వాత తండ్రిపై ఛార్జిషీటు దాఖలు చేయాలంటూ తన లాయర్లును కోరిన నీచ మనస్తత్వం జగన్‌రెడ్డిది. చనిపోయిన తండ్రిపై ఛార్జిషీటు దాఖలు చేస్తే తాను తప్పించుకోవచ్చనేది జగన్‌రెడ్డి ఆలోచన. ఇది కన్న తండ్రికి ద్రోహం చేయడంకాదా? ఇలాంటి కొడుకును చూసి ఏ తండ్రి అయినా సంతోషిస్తాడా? తనతండ్రి మరణానికి రిలయన్స్‌వారు కారణమని వారి పెట్రోల్ బంకులపై దాడులు చేయించి చివరికి వారికే రాజ్యసభ సీటు ఇచ్చిన ఘనుడు జగన్‌రెడ్డి. ఈ రోజు ఏఏజీగా పనిచేస్తున్న జగన్‌రెడ్డి మనిషి, ఛార్జిషీటులో రాజశేఖర్‌రెడ్డి పేరుచేర్చాలని నాడు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయలేదా? దీనికి సమాధానం జగన్‌రెడ్డి చెప్పగలడా? పులివెందుల పిల్లి జగన్‌రెడ్డి జైలుకు వెళ్లిన తర్వాత బెయిల్ కోసం సోనియాగాంధీ కాళ్లు పట్టుకున్నాడని సొంత చెల్లే చెప్పింది. వాళ్ల ఇంటి రహస్యాలను వాళ్లే బయటపెట్టుకునే పరిస్థితికి వచ్చారు. పులివెందుల పంచాయతీ రాష్ట్ర పంచాయతీ కారాదు. వారి కుటుంబ వ్యవహారాన్ని రాష్ట్రానికి చుడితే మంచిది కాదు. ఎన్నికలకు ముందు బాబాయిని చంపి ఆ హత్యను ఇతరులపైకి నెట్టే ప్రయత్నంచేశారు. కోడికత్తి శ్రీను జైలులో ఉంటే... వివేకందరెడ్డిని చంపినవాడు రోడ్లపై తిరుగు తున్నాడు. ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నా. ఒకే ఇంట్లోవారు వేర్వేరు పార్టీలలో ఉన్నా ఒకరిపై ఒకరు అసభ్యంగా ప్రవర్తించుకోరు. నా భార్య భువనేశ్వరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు నా జీవితంలో ఎప్పుడు బాధపడనంతగా బాధపడ్డాను. జగన్ రెడ్డి సొంత చెల్లిని, తల్లిని కూడా వదిలిపెట్టలేదు. అందుకే జగన్‌వద్దు... రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని కోరుతున్నా. జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించడానికి నేనిచ్చే ఆయుధాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని చంద్రబాబు అన్నారు.

## జగన్‌వి ఊసరవెల్లి రాజకీయాలు

తెలుగుజాతి బాగుండాలన్నదే నా ఆశయం. 10 కోట్ల తెలుగువారు నా ఆత్మ బంధువులు. వారి కోసం నా చివరి రక్తపు బొట్టు వరకు పనిచేస్తా. విభజన సమయంలో రెండు ప్రాంతాలకు న్యాయం చేయాలని కోరాం. విభజన సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంటులో సోనియాగాంధీ వెనుక దాక్కుని నాటకాలు ఆడాడు. ఇప్పుడు న్యాయం గురించి మాట్లాడుతున్నాడు. ప్రత్యేక హోదా కోసం బీజేపీతో కూడా విభేదించి బయటకు వచ్చాను. అది రాష్ట్రం కోసమే. జగన్ మోహన్‌రెడ్డి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నాడు. మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పి నేడు కేసుల కోసం మెడలు వంచి కేంద్రం ముందు మోకరిల్లుతున్నాడు.పోటీ చేసినా ఓడిపోతామని ఏలూరి ఎంపీ ముందుగానే పసిగట్టి తప్పుకున్నాడు. పక్క నియోజకవర్గానికి చెందిన ఎర్రిపప్ప మంత్రి ఆయన కొడుకుని ఇక్కడకు పంపుతున్నాడు. వీళ్లందరినీ మీరు తిరుగుటపాలో పంపించాలి. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఎలీజా గ్రాఫ్ పడిపోయింది అమలాపురం పంపుతున్నానంటే... ఆయన నీ గ్రాఫూ పడిపోయిందని జగన్ రెడ్డికే చెప్పాడు. వైకాపాలో దళితులకు విలువలేదని ఎలీజా ఆక్రోశించాడు. గోదావరి జిల్లాల పెత్తనం మొత్తం పెద్దిరెడ్డి కొడుకు మిథున్ రెడ్డిది. ఇలాంటి వారు ఇక్కడకు వస్తే తరిమి తరిమి కొట్టాలి. ఎలీజా చెప్పిందాట్లో వాస్తవాలు ఉన్నాయి. వైకాపాలో దళితులకు విలువ లేదు. ఉంగుటూరును దోచేస్తున్న వసూల్ రాజా పుప్పాల వాసుబాబు. చెరువులు, కాలువలు, చివరకు పోలవరం కుడికాలువ మొరం కూడా దోచేశాడు. నేడు వర్షాలువస్తే పోలవరం కాలువల గట్లు కొట్టుకుపోయే పరిస్థితి. దెందులూరులో కొటారి అబ్బయ్య చౌదరి అక్రమాలకే అక్రమార్కుడు. అమెరికా నుంచి ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చేస్తున్నాడు. ఆ డబ్బు పిచ్చి నేతగాడు చింతమనేని ప్రభాకర్‌పై పెట్టని కేసు లేదు. దీంతో వీళ్లు చింతమనేనిని పీకింది ఏమీలేదు. కొటారి అబ్బయ్య చౌదరిని ఈ ఎన్నికల్లో ఓడించి తిరిగి అమెరికా పంపించాలి. పోలవరంలో తెల్లం బాలరాజు గిరిజనులనే మోసం చేసే అక్రమార్కుడు. అవినీతిపై ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెట్టిస్తాడు. ఇలాంటి వ్యక్తి గిరిజనులను రక్షించగలడా. మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూజీవీడుకు నున్నగా గుండు కొట్టేశాడు. ఏలూరులో ఆళ్ల నాని పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. సీటిచ్చినా గెలిచే పరిస్థితి లేదు. కైకలూరులో దూలం నాగేశ్వర్‌రావు నియోజకవర్గాన్ని కొడుకుకు అప్పగించి సెంటు పట్టాల్లో చేయని అవినీతి లేదు. ఐదేళ్లలో 300 కోట్లు అక్రమార్జన చేసిన నాయకుడు ఈ పెద్ద మనిషి. ఇలాంటి అక్రమార్కులు, వసూల్ రాజులు మనకు కావాలా అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

చైతన్యరథం

# జనం నొక్కే బటన్‌తో జగన్ ఇంటికే

- టికెట్లు ఇస్తామన్నా... వైసీపీలో పోటీకి అభ్యర్థులు లేరు
- ఎన్నికలకు జగన్ సిద్ధం కాదు... సందిగ్ధం
- బటన్ నొక్కుడు సరే.. జగన్ బొక్కుడు మాటేమిటి?
- జగన్ బటన్ నొక్కడం వల్లే 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి
- జాబ్ కేలండర్‌కు ఎందుకు బటన్ నొక్కలేదు?
- మద్య నిషేధం..సీఎంఎస్ రద్దు హామీలకు బటన్ ఎందుకు నొక్కలేదు?
- వందలకోట్లు మింగేసిన సలహాదారులు ఇచ్చిన ఒక్క మంచి సలహా చెప్పగలవా?
- ఆర్థిక రాజధాని విశాఖ నేడు నేరాలకు రాజధానిగా మారింది
- సీఎం విశాఖ వస్తానంటే.. జనం వద్దు బాబోయ్ అంటున్నారు
- సాక్షి పత్రిక, టీవీలు జగన్ అవినీతి పుత్రికలు కాదా?
- ప్రాంతం ఏదైనా టీడీపీ సభలకు అదే జోష్
- మాడుగుల రా... కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు ధ్వజం



మాడుగుల: ఎన్నికలకు సిద్ధం అని జగన్ తన సభల్లో అంటున్నారు..కానీ ఓటమి భయంతో పూర్తిగా సందిగ్ధంలో ఉన్నాడు..జగన్ టికెట్లు ఇస్తామన్నా పోటీకి అభ్యర్థులు దొరకడం లేదు.. జగన్ బటన్ నొక్కడం వల్లే 9సార్లు విద్యుత్‌ఛార్జీలు పెరిగాయి.. జాబ్ కేలండర్‌కు జగన్ ఎందుకు బటన్ నొక్కలేదో సమాధానం చెప్పాలి.. మద్య నిషేధం.. సీపీఎస్ రద్దు హామీలకు బటన్ ఎందుకు నొక్కలేదో చెప్పాలి.. వచ్చే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు నొక్కే బటన్‌తో జగన్‌రెడ్డి ఇంటికెళ్లడం ఖాయమని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గంలో సోమవారం రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మాడుగులలోరా... కదలిరా అని పిలుపునిస్తే.. జనం పెద్దఎత్తున తరలి వచ్చారన్నారు. యుద్ధానికి మేము కూడా సిద్ధమంటూ మా ఆడబిడ్డలు కూడా వచ్చారు. యువత ఎటువైపు ఉంటే అటువైపే గెలుపు.

ప్రజాక్షేత్రంలో టీడీపీ-జనసేన గెలిచింది. రానున్న ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధించి ప్రజల ప్రభుత్వాన్ని స్థాపిస్తాం. మాడుగుల సభకు వచ్చిన జనాన్ని చూసి తాడేపల్లి పిల్లికి జ్వరం వస్తుంది.రానున్న రోజుల్లో నిద్ర కూడా పట్టదు. కేవలం 64 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయి. రా..కదలిరా అని పిలుపునిస్తే ప్రాంతం ఏదైనా రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజల్లో జోరు... స్పీడు ఎక్కడా తగ్గకుండా కనిపిస్తోంది. జగన్‌రెడ్డి, వైసీపీ ప్రభుత్వంపై ప్రభుత్వంపై ప్రజలు ప్రకటించిన యుద్ధం కనిపిస్తోంది.. ఇది రానున్న కాలంలో ఉధృతమై తుఫానుగా మారుతుంది... ఈ తుఫానులో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం.

రానున్న ఎన్నికలు టీడీపీ, జనసేన కోసం కాదు..రాష్ట్ర భవిష్యత్తు కోసం. రానున్న ఎన్నికలు పార్టీలు, అధికారానికి సంబంధించినవి కాదు... తెలుగుజాతి భవిష్యత్తుకు సంబంధించినవి. రానున్న ఎన్నికలు రాష్ట్రం, ప్రజలు, బిడ్డల భవిష్యత్తు గెలుపు కోసమే.. సైకో పాలనను అంతం చేస్తేనే ఈ రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

### కమీషన్లతో కంపెనీలు పరార్

విశాఖలో మిలీనియం టవర్స్, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టిన ఘనత టీడీపీది. ఉమ్మడి రాష్ట్రంలో అనేక కంపెనీలను తీసుకొచ్చాం. వాటిలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులు, హెచ్‌ఎస్బీసీ, అదాని డేటా సెంటర్ వంటివి ఉన్నాయి.

ఈ కంపెనీలను జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం తరిమేసి...రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూములను దోచిపెట్టాడు. కార్తీకవనం, ఎన్సీసీ భూములు,ప్రేమ సమాజం, బే పార్కు దస్‌పల్లా భూములు మొత్తాన్ని దోచుకున్నారు. విశాఖ మెట్రోను ఎప్పుడో మేం చేపట్టాం.. దాన్ని జగన్ పట్టించుకోలేదు. 2019లో టీడీపీ వచ్చి ఉంటే ఇప్పటికే పూర్తయ్యేది. విశాఖ రైల్వే జోన్‌కు 53ఎకరాలు ఇస్తే జోన్ నిర్మాణం పూర్తయ్యి.. మన యువతకు వందలాది మందికి ఉద్యోగాలు వచ్చేవి. దాన్ని జగన్‌రెడ్డి అడ్డుకున్నాడు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రాణాలు అడ్డుపెట్టి పోరాడి సాధిస్తే.. దాన్ని ప్రైవేటీకరణ చేసే పరిస్థితి వస్తే జగన్‌రెడ్డి కనీసం ఒక్క మాట మాట్లాడటం లేదు. టీడీపీ పాలనలో ఇలాంటి పరిస్థితి వస్తే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి డబ్బులిచ్చి ముందుకు నడిపించాం తప్ప ప్రైవేటీకరణ కానివ్వలేదు. జగన్‌రెడ్డికి ఉత్త రాంధ్రపై ప్రేమ లేదు... కేవలం దోచుకునేందుకు ఒక బంగారు గనిలా మాత్రమే భావిస్తున్నాడు. గతంలో విశాఖపట్నం ఆర్థికరాజధాని, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయాలని మేం ప్రయత్నించాం... జగన్‌రెడ్డి సీఎం అయ్యాక ఉత్తరాంధ్రను గంజాయికి క్యాపిటల్ గా, క్రైం క్యాపిటల్ గా మార్చాడు.

పిల్లలు గంజాయికి అలవాటు పడితే.. తల్లిదండ్రుల మాట వినరు.. పిల్లల భవిష్యత్తు సర్వనాశనం అయినట్టే. ఇలాంటి గంజాయి విషయం లో జగన్‌రెడ్డి ఒక్కరోజు కూడా సమీక్ష చేసి నిషేధించే ప్రయత్నం చేయలేదు. చివరకు ఏపీ పోలీసులే గంజాయి అమ్ముతూ హైదరాబాద్‌లో దొరికే సిగ్గుమాలిన పరి స్థితి వచ్చింది. ఇది పోలీసుల తప్పు కాదు... జగన్‌రెడ్డి పోలీసులతో నీచమైన పనులు చేపిస్తున్నాడు. వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యులను వైసీపీ నాయకులే కిడ్నాప్ చేసి... డబ్బులు వసూలు చేశారు. విశాఖ రూరల్ ఎమ్మార్వో రమణయ్యను కొంతమంది ఇంట్లోకి వెళ్లి దారుణంగా చంపేశాడు.

విమానాశ్రయం నుండి నింది తుదు దర్జాగా పారిపోయాడు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా. హం తకులు ఇళ్లకే వచ్చి ప్రాణాలు తీసే పరిస్థితి వచ్చింది. మహిళల మాన, ప్రాణాలకు వైసీపీ పాలనలో రక్షణ లేకుండా పోయింది. పులివెందుల రౌడీలు విశాఖను కబ్జా చేస్తున్నారు. ముఖ్యమంత్రి బంధువు అనిల్‌రెడ్డి విశాఖలో కబ్జాలకు పాల్పడుతుంటే వైసీపీఎంపీలు సహకరిస్తూ వారు కూడా దోచుకుంటున్నారని చంద్రబాబు విమర్శించారు.

### ఫ్యానుకు ఉన్న మూడు రెక్కలు విరగ్గొట్టండి

విశాఖ ప్రజలు జగన్‌రెడ్డిని ఈ ప్రాంతానికి రావొద్దని చెబుతున్నారు... టీడీపీ పాలనలో అమరావతి ఏపీ రాజధాని, విశాఖ ఆర్థిక రాజధాని అని ప్రజలు ఒప్పుకున్నారు. రాజధానితో మూడు ముక్కలాట ఆడుతూ రాజధాని లేకుండాచేసి జగన్ చరిత్ర హీనుడుగా మిగిలాడు. జగన్‌రెడ్డి వస్తున్నాడంటే ఆ ప్రాంతం ప్రజలు భయపడిపోతున్నారు.

రాష్ట్రంలోని 3 ప్రాంతాల ప్రజలు ఫ్యానుకు ఉన్న 3 రెక్కలను ముక్కలుగా విరగొట్టాలి. బాదుడే బాదుడు అనే రెక్కను పీకడానికి కోస్తా ప్రజలు, హింస, దోపిడీ రెక్కను తుక్కుతుక్కు చేయడానికి రాయ లసీమ ప్రజలు, మొండి ఫ్యానును జగన్ చేతికి ఇచ్చి జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి, వైసీపీని బంగాళాఖాతంలో విసిరేయడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధం కావాలి. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం కింద రాష్ట్రం లోని బడుగు బలహీనవర్గాల బతుకులు నలిగిపోతున్నా యి. ఉత్తరాంధ్రలో అసలు వైసీపీకి నాయకులు లేరా? ఇక్కడ రెడ్ల పెత్తనం ఏంటో ఆలోచించాలి. టీడీపీ పాలనలో ఉత్తరాంధ్రలో స్థానిక నాయకులే ప్రజల సంక్షేమాన్ని చూసుకున్నారు. అలాంటి పరిస్థితిని మేం అధికారంలోకి వచ్చాక మళ్లీ తీసుకొస్తామని చంద్రబాబు చెప్పారు.

- (మిగతా వివరాలు 5లో)

## సలహాదారులిచ్చిన ఒక మంచి సలహా చెప్పు?

జగన్ ధనదాహంతో ఉత్తరాంధ్రను ఊడ్చేశాడు. కొండల్ని అనకొండల్లా మింగేశారు. ఉత్తరాంధ్ర ప్రజలు నీతి నిజాయితీతో ఉంటారు. నాకు ఉత్తరాంధ్ర అంటే అభిమానం. ఇలాంటి ప్రాంతం నేడు హింస, అశాంతి, కబ్జాలకు నెలవుగా మారింది. రుషికొండను అనకొండ లా జగన్‌రెడ్డి మింగేశాడు. రూ.500 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ కడుతు న్నాడు. కేంద్రం ఇచ్చే డబ్బులు, నరేగా నుండి వచ్చే డబ్బులు తప్ప పేదల ఇళ్లకు జగన్ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి జగ న్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు...కానీ సాక్షి పేపరుకు రూ.1000కోట్లు ప్రకటనలపేరుతో దోచి పెట్టాడు. సలహాదారులు 100 మందికి రూ.700 కోట్లు ఇచ్చాడు. ఒక్క సజ్జలకే రూ.150 కోట్లను జగన్ దోచిపెట్టాడు. సలహాదారులు ఇచ్చిన ఒక్క మంచి సలహా చెప్పు? పెట్టుబడులకు విశాఖ స్వర్గ ధామం.. నేడు వైసీపీ పాలనలో కబ్జాలకు కేంద్ర బిందువుగా మారిపోయింది. విశాఖలో రూ.40వేల కోట్లను దోచేశాడు. ఇలాంటి దోపిడీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## బటన్ నొక్కుడు మాటున... ఎంత బొక్కావో చెప్పు?

ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను... కానీ జగన్‌రెడ్డి లాంటి సైకోను నేను నా జీవితంలో చూడ లేదు. సైకో గద్దె దిగితేనే రాష్ట్రానికి మోక్షం కలుగుతుంది. జగన్‌రెడ్డి 124సార్లు బటన్ నొక్కానని గొప్పగా చెబుతున్నాడు. బటన్ నొక్కుడు కాదు..దాని చాటున నీ బొక్కుడు ఎంతో చెప్పు. బటన్ నొక్కుడు చాటున ఎంత బొక్కాడో, ఎంత దాచాడో ప్రజలంతా ఆలోచిం చాలి. జగన్ బటన్ నొక్కడం వల్ల 9సార్లు కరెంటు ఛార్జీలు పెరిగి పేదవాళ్లు నష్టపోయారు. రూ.64 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేశాడు. టీడీపీ పాలనలో ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచలేదు. జగన్ బటన్ నొక్కడం వల్ల ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి, చెత్త పన్ను, ఆస్తిపన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. జగన్ పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల అప్పు పెరిగింది. జాబ్ క్యాలెండర్‌కు ఎందుకు బటన్ నొక్కలేదు? 5ఏళ్లలో ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్‌కు బటన్ నొక్కలేదు. జగన్‌రెడ్డిది ఉత్తుత్తి బటనే. జాబు రావాలంటే.... బాబు రావాలి. మద్య నిషేధ హామీకి ఎందుకు బటన్ నొక్కలేదో మహిళలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. మద్యనిషేధం చేయకపోతే ఓట్లు అడగనని చెప్పి... నేడు ఓట్లు వేయాలని సిగ్గులేకుండా జగన్ అడుగుతున్నాడు. సీపీఎస్ రద్దుకు ఎందుకు బటన్ నొక్కలేదో జగన్ ఉద్యోగులకు సమాధానం చెప్పాలి. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు హామీ ఇస్తూ.. వారం లోనే సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు... నేటికీ చేయలేదు. జగన్ రెడ్డికి చివరివారం దగ్గర్లోనే ఉంది. ఇక ఇంటికే... రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఒక్కసారి కూడా ఎందుకు బటన్ నొక్కలేదో రాష్ట్ర ప్రజలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం ఎందుకు ఒక్కసారి కూడా బటన్ నొక్కలేదు? వైసీపీ పాలనలో రైతు బతుకు చితికి పోయి ంది... రోజుకు ఐదుగురు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. డీఎస్సీ కోసం ఈ ఐదేళ్లలో బటన్ నొక్కనే లేదు.. కానీ ఇప్పుడు మెగా డీఎస్సీ అని కాకమ్మ కబుర్లు చెబుతున్నాడు. మైనింగ్, భూగర్భ గనులు, ఇసుక, మద్యంపై దోచుకునేందుకు జగన్‌రెడ్డి బటన్లు నొక్కాడు. ఇసుకపై ప్రతిరోజు సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్‌కు వందల కోట్లు చేరుతున్నాయి. మద్యంలో జగన్ సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ దోచుకుంటున్నాడు. ఇప్పటికి జగన్ బ్రాండ్లు తాగి 30లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు. 30వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. జగన్‌రెడ్డి బటన్ డ్రామాలు రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి... రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు నొక్కే బటన్‌తో వైసీపీ ఇంటికి, జగన్‌రెడ్డి జైలు కెళ్లడం ఖాయమని చంద్రబాబు అన్నారు.

## బీసీ, ఎస్సీ నేతలపై జగన్ అక్రమ కేసులు

జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు, ప్రతిపక్ష నేతలు బాధితులుగా మారారు. అయ్యన్నపాత్రుడుపై నిర్భయ కేసు, బండారు సత్యనారాయణమూర్తిపై అక్రమ కేసులు, వంగలపూడి అనితపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన గొప్ప నాయకులు వైసీపీ వాళ్లు. సంక్షేమానికి చిరునామా...తెలుగుదేశంపార్టీ. రూ.2కే కేజీ బియ్యం ఇచ్చింది టీడీపీ. బీసీలను అభివృద్ధి చేసిన పార్టీ టీడీపీ.విదేశీవిద్య, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు తెచ్చిన పార్టీ టీడీపీ.

టీడీపీ అధికారంలోకి వచ్చాక వైసీపీ ఇచ్చిన సంక్షేమాన్ని మించిన సంక్షేమ పథకాలు తెస్తాం. దీంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం. అభివృద్ధి జరిగితే సంపద వస్తుంది, ఆదాయం వస్తుంది... ఈ ఆదాయాన్ని పేదలకు పంచితే సంక్షేమం మరింత పెరుగుతుంది. ఇదే టీడీపీ సిద్ధాంతం. సూపర్-6 పథకాలలో భాగంగా... యువతకు సంవత్సరానికి 4లక్షల ఉద్యో గాలు ఇస్తాం. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.

ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇస్తాం. మహిళలకు ఆస్తిలో సమాన హక్కును ఎన్టీఆర్, తెలుగు దేశంపార్టీ తీసుకొచ్చింది. డ్వాక్రా, పసుపు, కుంకుమతో ఆర్థికసాయం, ఉద్యోగాలు, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీది. మేం అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా ముందుకు తీసు కెళ్లే బాధ్యతను తాను తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# జనం నొక్కే బటన్‌తో జగన్ ఇంటికే






(4వ పేజీ తరువాయి)

### మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తా

ఆడబిడ్డ నిధి ద్వారా 18ఏళ్లు నిండిన ప్రతి మహిళ కు నెలకు రూ.1,500 అందిస్తాం. రాష్ట్రంలో ఎక్కడున్నా ఇస్తాం. జగన్‌రెడ్డి సంవత్సరానికి ఇచ్చే రూ.18 వేలు కొంత మందికే...మేం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ ఇస్తాం.అప్పుడే ప్రతి మహిళకి ఇస్తానని చెప్పి జగన్ ఒక్కరికే ఇస్తున్నాడు. మేం అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలుంటే అంత మందికి సంవత్సరానికి తల్లికివందనం ద్వారా రూ.15 వేలు ఇస్తాం. పిల్లలు మన ఆస్తి, మన భవిష్యత్తుకు వారధి...వాళ్లను అభివృద్ధిలోకి తీసుకొచ్చే బాధ్యత నాది. [illegible]

[illegible]

## సందిగ్ధంలో జగన్

జగన్‌రెడ్డి వైనాట్ 175అంటున్నాడు... కానీ మేం అంటున్నాం... వై నాట్ పులివెందుల అని. [illegible]

[illegible]

### దోపిడీయే ధ్యేయంగా వైసీపీ ప్రజాప్రతినిధులు

[illegible]

[illegible]

## ఉత్తరాంధ్రకు సుజల స్రవంతి కానుకగా ఇస్తా

ఉత్తరాంధ్రకు హామీఇస్తున్నా...బంగారం పండించే రైతులకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి కానుకగా ఇస్తా. 8 లక్షల ఎకరాలకు నీరు, 30 లక్షల మందికి తాగునీటిని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా అందిస్తాం. 2017లో రూ.[illegible] కోట్లు అంచనాతో టెండర్లు పిలిచాం. [illegible] రూ.1824 కోట్లు [illegible] రూ.8 కోట్లు [illegible] చంద్రబాబు వివరించారు.

### షుగర్ ఫ్యాక్టరీలను గాడిలో పెడతాం

[illegible]

## పేదలకు 2 సెంట్ల భూమిలో ఇంటి నిర్మాణం

[illegible]

[illegible]



# అంకెల గారడీ, అసత్యాలు, అర్ధసత్యాలే!

- నిస్సిగ్గుగా గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన జగన్‌రెడ్డి
- వైఫల్యాలను మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం
- గవర్నర్ వ్యవస్థ అపహాస్యం
- అభూతకల్పనతో ప్రజలను మోసగించే యత్నం
- గవర్నర్ ప్రసంగంపై టీడీపీ సభ్యుల ఆగ్రహం

అమరావతి:రాష్ట్రప్రభుత్వం శాసనసభలో గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిందని టీడీపీ సభ్యులు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం మొత్తం అబద్ధాలు, అసత్యాల మయమని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగాన్ని నిరసిస్తూ శాసనసభ, శాసనమండలి నుంచి వాకౌట్ చేసిన అనంతరం టీడీపీ ఎమ్మెల్యేలు మీడియాతోమాట్లాడుతూ ఎన్నికలముందు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రజల్ని మరోసారి మోసగించేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సమయంలో ప్రజలకువాస్తవాలు చెప్పి, ప్రసంగంలోని తప్పుల్ని ఎత్తిచూపుతామని స్పష్టం చేశారు.

### లోయకు, ఎవరెస్ట్ శిఖరానికి ఉన్నంత తేడా ఉంది: నిమ్మల రామానాయుడు

గవర్నర్ ప్రసంగం అంతా తప్పుల తడకే అని పాలకొల్లు టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాదయాత్రలో ఎలాగైతే జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలు చెప్పి అధికారంలోకి వచ్చాడో, అదే విధంగా నేడు ముఖ్య మంత్రిగా ఉండి గవర్నర్‌తో కూడా అలానే అబద్ధాలు చెప్పించాడు. అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరానికి, దాని దిగువన ఉండే లోయకు మధ్య ఎంతదూరం ఉంటుందో, అదే విధంగా వాస్తవాలకు, గవర్నర్ ప్రసంగానికి మధ్య తేడా ఉంది. నిస్సిగ్గుగా అసెంబ్లీ సాక్షిగా గవర్నర్‌తో ఈ ప్రభుత్వం అసత్యాలు పలికించిందని నిమ్మల విమర్శించారు.

### ప్రజల్ని మోసగించే యత్నం

నాడు-నేడు పథకం గురించి గవర్నర్‌తో గొప్పగా చెప్పించారు. వాస్తవంలో మాత్రం పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రాథమిక పాఠశాలలు మూతపడి లక్షలాది మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రాథమిక విద్యను ప్రభుత్వం అందుబాటులో లేకుండా చేసింది. అమ్మఒడి గురించి కూడా అబద్ధాలు చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో 43.61 లక్షల మంది తల్లులకు అమ్మఒడి కింద ఆర్థికసాయం అందిస్తున్నట్టు చెప్పారు. 83లక్షల మంది పిల్లలకు లబ్ధి కలుగుతోందని చెప్పించారు. 43.61 లక్షల మంది తల్లులకు అమ్మఒడి సాయం అందితే, పిల్లల సంఖ్య కూడా అంతే ఉండాలి కానీ, లబ్ధి పొందిన పిల్లల సంఖ్య 83లక్షలు ఎలా అవుతుందో చెప్పాలి. ఎన్నికల ముందు అమ్మఒడి కింద ఏటా ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ రూ.15వేల చొప్పున ఇస్తానన్నాడు. తీరా అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒక్కరికే అన్నాడు. రూ.15 వేలను చివరికి రూ.13వేలు చేశాడు. ఆ సొమ్ముకూడా అందరికీ సక్రమంగా ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని ఎన్నికల ముందు మరోసారి మోసగించడానికి ఏకంగా గవర్నర్నే ఈ ముఖ్యమంత్రి వినియోగించుకోవడం సిగ్గుచేటు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అద్భుతంగా అమలు చేస్తున్నట్టు చెప్పారు. జగనన్న విద్యాదీవెన అని పేరుమార్చి, ఒకసారి కాకుండా నాలుగుసార్లు రీయింబర్స్‌మెంట్ సొమ్ముఇస్తున్నారు. సంవత్సరంలో నాలుగుసార్లు ఇస్తూ, 4సార్లు పత్రికల్లో భారీ ప్రకటనలు ఇస్తూ, ప్రజలసొమ్ముతో ప్రచారం చేసుకుంటున్నారు. నాలుగో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఎగ్గొట్టడంతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వబోలమని కళాశాల యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. చదువులు మధ్యలో ఆగిపోయే పరిస్థితి రావడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని నిమ్మల అన్నారు.

### దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూపాయి ఇచ్చిందిలేదు

విదేశీ విద్య పథకాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. అంబేద్కర్ విదేశీ విద్య అనే పేరుతీసేసి, జగనన్న విదేశీ విద్య అని ముఖ్యమంత్రి తనపేరు పెట్టుకున్నాడు. పేరు మార్చడంతో పాటు దళితులు, బీసీలు, మైనారిటీల విద్యార్థులకు పథకంకింద నిధులు ఇవ్వడం ఆపేశాడు. విదేశాలకు వెళ్లి చదువుకోకుండా వారి ఆశలపై నీళ్లు చల్లాడు. అలానే ఈ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్,ఎస్టీ కార్పొరేషన్,మైనారిటీ కార్పొరేషన్ ఏవీ లేవు. చంద్రబాబు హయాంలో కాపులు, బ్రాహ్మణులు, వైశ్యులకు కూడా కార్పొరేషన్లు పెడితే, జగన్ ఒక్క కార్పొరేషన్ కూడా లేకుండా చేశాడు. ఉన్న కార్పొరేషన్ల ద్వారా ఆయా వర్గాల్లో ఒక్కరికి కూడా రూపాయి అదనంగా ప్రభుత్వం ఇచ్చింది లేదు. కానీ గవర్నర్ ప్రసంగంలో నిధులు ఇస్తున్నట్టు చెప్పించారని నిమ్మల తప్పుబట్టారు.

### కౌలురైతుల ప్రస్తావన లేదు

రైతుభరోసా కింద ఏటా ప్రతి రైతుకి రూ.13,500లు ఇస్తున్నట్టు గవర్నర్‌తో చెప్పించారు. కేంద్రం ఇచ్చే సొమ్ముని ముఖ్యమంత్రి తన గొప్పగా చెప్పుకుంటున్నాడు. గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కౌలు రైతుల ప్రస్తావన లేదు. జగన్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాల వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండోస్థానంలో ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా గురించి ప్రసంగంలో చెప్పించారు. రైతుల తరుపున పంటల బీమా సొమ్ము కట్టడమనేదే ఈ ప్రభుత్వం మర్చిపోయింది. గతంలో చంద్రబాబు అసెంబ్లీలో కూర్చొని నిరసన తెలిపితే, అప్పుడు అర్థరాత్రి ఆ సంవత్సరానికి బీమా సొమ్ము కట్టారు. తర్వాత నుంచీ మరలా మామూలే. కౌలు రైతుని మరిచిపోయిన ఈ ప్రభుత్వానికి రైతుల గురించి మాట్లాడే అర్హతలేదు. ఆంధ్రాని ఆక్వాహబ్‌గా మార్చామని చెప్పుకుంటుంటే సవ్వాలో జాలిపడాలో తెలియడం లేదు. జగన్ జే ట్యాక్స్ దెబ్బకు ఆంధ్రావ్యాప్తంగా ఆక్వా రైతులు క్రాప్ హాలిడే తీసుకున్నారు. 61వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇచ్చినట్టు గవర్నర్ ప్రసంగంలో చెప్పించారు. రాష్ట్రంలో 40 నుంచి 50లక్షల మంది ఆక్వా రైతులుంటే, వారిలో 60వేల మందికి ఇస్తే, ఆక్వారంగం మొత్తానికి ఇచ్చినట్టా? ఆక్వారంగానికి సంబంధించి విద్యుత్ సబ్సిడీ తీసేసింది కాక, గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పిస్తారా అని నిమ్మల మండిపడ్డారు.

### చంద్రబాబు కట్టించిన ఇళ్లు కూడా పేదలకు ఇవ్వలేదు

పేదలకు ఇళ్లు అంటూ ఎన్నికలకు ముందు కథలు చెప్పారు. అధికారంలోకి రాగానే సంవత్సరానికి 5 లక్షల చొప్పున 5 ఏళ్లలో పేదలకోసం 25లక్షల ఇళ్లు నిర్మిస్తానని జగన్‌రెడ్డే తన మేనిఫెస్టోలో చెప్పాడు. 5 ఏళ్లు పూర్తయ్యాయి. 25 లక్షల ఇళ్లు కట్టాల్సింది.. కనీసం వేలల్లో కూడా కట్టలేదు. ఇళ్లు కట్టకపోతే కట్టకపోయాడు..చంద్రబాబుహయాంలో పేదలకోసం కట్టించిన ఎన్టీఆర్ టిడ్కో ఇళ్లు కూడా పేదలకు ఇవ్వకుండా కక్షసాధింపులకు పాల్పడ్డాడని నిమ్మల ధ్వజమెత్తారు.

### విద్యుత్‌పై అన్నీ అబద్ధాలే

24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెప్పుకోవడం పచ్చి అబద్ధం కాదా? 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, కరెంట్ లేకుండా చేస్తున్నారని ప్రజలు ఈ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందిస్తున్నట్టు గవర్నర్‌తో చెప్పించారు. విద్యుత్ డిస్కంలను అప్పుల ఊబిలోకి నెట్టిన ఈ ముఖ్యమంత్రి, 8 సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పెంచాడు. నాణ్యమైన కరెంట్ కాదు... అసలు కరెంట్ ఎప్పుడు వస్తుంది.. ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి. ఒకపక్క ప్రజలు విద్యుత్ కోతలు,పెంచిన ఛార్జీలపై ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోస్తుంటే, గవర్నర్‌తో 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ధరకు అందిస్తున్నట్టు అబద్ధాలు చెప్పిస్తారా అని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 8వ వింత సృష్టించాడు

జగన్‌రెడ్డి రాష్ట్రంలో 8వ వింత సృష్టించాడు. గుంతలు లేకుండా 3వేల కిలోమీటర్ల రోడ్లు వేశామని గవర్నర్‌తో చెప్పించారు. మరీ ఇంత అబద్ధమా? జగన్‌రెడ్డి శ్రేయోభిలాషి అయిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇటీవలే ఏపీలో రోడ్లపై తిరిగి నడుములు పడిపోయాయని చెప్పారు. వాస్తవంలో పరిస్థితి దారుణంగా ఉంటే, గుంతలు లేని రోడ్లు వేశామని గవర్నర్‌తో చెప్పించడం సిగ్గుచేటు. ఇన్ని అబద్ధాలు, అసత్యాలు వినలేకనే గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించి బయటకు వచ్చేశాం. బీఏసీ సమావేశాన్ని కూడా మేం బహిష్కరించాం. బీఏసీ సమావేశంలో చెప్పేవి ఏపీ అసెంబ్లీలో అమలుకావడం లేదు. ప్రతిపక్ష సభ్యులకు మైక్ కూడా ఇవ్వనీయకుండా జగన్‌రెడ్డి శాసనసభను లోటస్‌పాండ్‌లా మార్చి,నియంతృత్వ పాలన సాగిస్తున్నాడు. ఈరోజు ఉదయం 10 గంటలకు అసెంబ్లీప్రారంభం కావాలి..కానీ ముఖ్య మంత్రి రాకకోసం 15నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారు. శాసనసభ అంటే గౌరవంలేని ఇలాంటి ముఖ్యమంత్రిని దేశంలో ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రాన్ని ఎలా గైతే నాశనం చేశాడో,అదేవిధంగా అసెంబ్లీనికూడా భ్రష్టు పట్టించాడని రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

(మిగతా వివరాలు 7వ పేజీలో)

### రాజకీయ సన్యాసం తీసుకుంటా - బెందాళం అశోక్

ఏపీ అసెంబ్లీకి సంబంధించి జరుగుతున్న ఆఖరి సమావేశాల్లో జగన్‌రెడ్డి తన మోసపూరిత చర్యలను, చేతగానితనాన్ని గవర్నర్ ప్రసంగం ద్వారా కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడని ఇచ్ఛాపురం టీడీపీ ఎమ్మెల్యే బెందా ళం అశోక్ విమర్శించారు. గవర్నర్‌తో ముఖ్యమంత్రి సత్యదూరమైన అంశాలు చెప్పించాడు. మత్స్యకారుల్ని తానేదో ఉద్ధరించినట్టు గవర్నర్‌తో చెప్పించారు. మత్స్యకార భరోసా గతంలోకంటే ఎక్కువగా ఇప్పుడు రూ.10 వేలు ఇస్తున్నట్టు జగన్‌రెడ్డి చెప్పించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఒక మత్స్యకార కుటుంబంలో ఎంత మంది ఉంటే అందరికీ భరోసా కింద రూ.4వేలు (ఒక్కొక్కరికీ) అందించింది. జగన్‌రెడ్డి మాత్రం ఒక కుటుంబంలో ఒకరికే మత్స్యకార భరోసా సాయం అందిస్తున్నాడు. ఆ విషయం గవర్నర్ ప్రసం గంలో ఎక్కడాలేదు. దురదృష్టవశాత్తూ మత్స్య కారులు చనిపోతే, వారి కుటుంబానికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలకు పెంచినట్టు జగన్‌రెడ్డి చెప్పించారు. నా నియోజకవర్గం ఇచ్ఛాపురంలో ఎక్కువ మంది మత్స్యకా రులే. ఇన్నేళ్లలో జగన్‌రెడ్డి నా నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికైనా రూ.10లక్షలు ఇచ్చినట్టు, ఒక్క క్లెయి మ్‌నయినా పరిష్కరించినట్టు నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను. ఇలా అన్నీ అబద్ధాలే. అధికా రంలోకి వచ్చాక నాలుగేళ్లలో ఉత్తరాంధ్రలో కేవలం 2బహిరంగసభలు మాత్రమే పెట్టిన జగన్‌రెడ్డి, మొన్న నిర్వహించిన ప్రచారసభలో కూడా ఆ ప్రాంత సాగు నీటి ప్రాజెక్టులు గురించి మాట్లాడలేదు. వంశధారనది ని బాహుదా నదికి అనుసంధానిస్తూ చేపట్టిన ప్రాజెక్ట్ పూర్తయితే 2.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డికి తెలియదా? గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రూ.600 కోట్లతో డీపీఆర్‌లు సిద్ధంచేసిన ప్రాజెక్టుల్ని కూడా జగన్ ఆపే యించి,ఉత్తరాంధ్ర రైతులకు తీరనిఅన్యాయం చేశాడు. శాంతి భద్రతలపై కూడా గవర్నర్‌తో అబద్ధాలు చెప్పిం చారు. విశాఖపట్నంలో తహసీల్దార్‌ను చంపేస్తే ఈ ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సభలో గవర్నర్ మాట్లాడుతుంటే చప్పట్లు కొట్టడం, బల్లలు చరవడం కాదు చేయాల్సింది. ముఖ్యమంత్రి ప్రజల్లోకి వెళ్తే వారికష్టాలు,బాధలు ఏంటో తెలుస్తాయి. ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్న జగన్‌రెడ్డిని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. గవర్నర్ ప్రసంగం ఆద్యంతం అసత్యాలతోనిండి ఉన్నందునే మేమంతా సభల్ని బహిష్కరించామని అశోక్ స్పష్టం చేశారు.

## లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్దంలో చూపే ప్రయత్నం: గోరంట్ల

గవర్నర్ ప్రసంగం మొత్తం నిస్సారమైన, నిస్తేజమైన పాలకుల విధానాలకు మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నంగా సాగిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి విమర్శించారు.గోబెల్స్ ప్రచా రాన్ని తలపించేలా ప్రసంగం సాగింది. పాలనలో అన్ని విధాలా విఫలమైన జగన్ ప్రభుత్వం, అంకెల గారడీ చేసి, గవర్నర్ ప్రసంగం ద్వారా లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్దంలో చూపే ప్రయత్నం చేసింది. 36 పేజీల గవర్నర్ ప్రసంగంలో వాస్తవ పరిస్థితులు ప్రజల ముం దు ఉంచడంలో ప్రభుత్వంఘోరంగా విఫలమైంది.అన్ని రంగాల్లో వైఫల్యాలే. రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి, అప్పుల్లో దేశంలోనే నంబర్ 1గా నిలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ముందు ముఖ్యమైన గవర్నర్ ప్రసం గంలో పోలవరం, రాజధాని అంశాల్లో జరిగిన మోసం, రైతులు..నిరుద్యోగులు..యువతకు చేసిన దగా, దళితు లు, బడుగు, బలహీనవర్గాలకు అందించే రాయితీల్లో చేసిన దగా లాంటి కీలకాంశాలు లేవు. కేంద్రప్రభుత్వం అందించే పథకాలకు జగనన్న, వైఎస్సార్ అని పేర్లు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారు. విద్య, వైద్యరంగ ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. రాష్ట్రంలో దోపిడీ పెరిగింది. ధరలు పెరిగాయని బుచ్చయ్యచౌదరి అన్నారు.

### పేర్లు మార్చి, అంకెలు అటూ ఇటూ మార్చి చెప్పారు

ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని ఈ ముఖ్యమంత్రి నెరవేర్చ లేదు. 98శాతం హామీలు చేశాను.. 175 స్థానాల్లో గెలిపించండి అనేని అడిగే అర్హత ఈ ముఖ్యమంత్రికి లేదు. గవర్నర్ కూడా నీళ్లు నములుతూ, చెప్పలేక చెప్పలేక దగ్గుతూ అబద్ధాలు చెప్పారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో వాస్తవాలన్నీ గవర్నర్ కు కూడా తెలుసు. ఈ ముఖ్యమంత్రి నిర్వాకంతో రాష్ట్ర పరువు ప్రతిష్టలు గంగలో కలిశాయి. తన కేసుల మాఫీ కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేశాడు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, ఆత్మహత్యలు దాడులు పెరిగిపోయాయి. శాంతి భద్రతలు మచ్చుకైనా లేవు. నీటి పారుదల రంగం కునారిల్లిపోయింది. గత ప్రభుత్వంలో అమలైన పథకాల పేర్లు మార్చి, వాటికే అటూ ఇటూ అంకెలు మార్చి గవర్నర్ ప్రసంగంలో చెప్పించే ప్రయ త్నం చేశారు. ఈ ముఖ్యమంత్రి నిర్వాకంతో రాష్ట్రం సర్వనాశనమైంది. గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు విరు ద్ధంగా ఉంది.



ప్రభుత్వం ఇచ్చింది గవర్నర్ చదివారు. ఇచ్చింది చదవలేక ఇబ్బంది పడి నాలుగుసార్లు మంచి నీళ్లు తాగారు. గవర్నర్ తోనే నీళ్లు తాగించిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా? నోటికొచ్చినట్లు హామీలిచ్చి నవరత్నాలుగా మార్చి, 98శాతం అమలు చేశానంటే ఎవరు నమ్మేది? ఈ ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా ఫెయిల్ అయ్యిం ది అనేది కాదనలేని వాస్తవమని బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.

# అబద్ధాలు వినలేకపోతున్నాం..

- అసెంబ్లీ నుండి టీడీపీ సభ్యుల వాకౌట్
- గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై అభ్యంతరం
- సార్.. మీతో అబద్ధాలు చెప్పిస్తున్నారంటూ నిరసన
- నినాదాల మధ్యే ప్రసంగాన్ని కొనసాగించిన గవర్నర్



అమరావతి: ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం జరుగుతుండగానే అబద్ధాలు వినలేకపోతున్నామంటూ టీడీపీ సభ్యులు సోమవారం సభ నుంచి వాకౌట్ చేశారు. సమావేశాల నుంచి బయటకు వచ్చేశారు. అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలుపుతూనే ఉన్నారు. ముందుగా జగనన్న విద్యా దీవెన క్రింద పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇచ్చామని గవర్నర్ చెప్పగా.. పూర్తి రీయింబర్స్‌మెంట్ అంతా అబద్ధమంటూ తెలుగుదేశం సభ్యులు నిరసన తెలిపారు.

ఆపై మెగా డీఎస్సీ. దగా డీఎస్సీ అని, ఈ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే అంగన్వాడీలకు అన్యాయం చేశారంటూ నినదించారు. అన్నీ అబద్ధాలు... అసత్యాలు సార్ అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని చివరిలో టీడీపీ సభ్యులు బహిష్కరించారు. అబద్ధాలు వినలేకపోతున్నామని తెలుగుదేశం ఎమ్మెల్యేలు చెప్పారు. సభ నుంచి వాకౌట్ చేసిన టీడీపీ సభ్యులు.. అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. గవర్నర్ వెళ్లే దారిలో బైఠాయించే ప్రయత్నం చేయగా.. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. లాబీల్లో కూడా లాఠీఛార్జ్ చేస్తారా..? అంటూ టీడీఎల్పీ విప్ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దద్దరిల్లిన అసెంబ్లీ..**

కాగా.. టీడీపీ, వైసీపీ సభ్యుల పోటాపోటీ నినాదాలతో అసెంబ్లీ దద్దరిల్లింది. టీడీపీ సభ్యులకు పోటీగా జై జగన్ అంటూ వైసీపీ సభ్యులు సైతం నినాదాలు చేశారు. వెంటనే బై బై జగన్ అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేయగా.. ఒక్కసారిగా అసెంబ్లీలో వాతావరణం మారిపోయింది. దిశ చట్టం ఎక్కడ అంటూ టీడీపీ సభ్యులు కేకలు వేశారు. పేదలందరికీ ఇళ్లు అంతా బోగస్ అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. పేదలకు 10 రూపాయలు ఇచ్చి, 100 రూపాయలు లాక్కొంటున్నారని టీడీపీ సభ్యులు ఆరోపించారు. టీడీపీ సభ్యులకు పోటీగా జై జగన్ అంటూ వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు.

# అంకెల గారడీ, అసత్యాలు, అర్ధసత్యాలే!

(6వ పేజీ తరువాయి)

**గవర్నర్ వ్యవస్థ అపహాస్యం: బీటీ నాయుడు**

శాసనమండలి తరుపున టీడీపీ సభ్యులందరం సభ కు హాజరై గవర్నర్ ప్రసంగం విన్నాం.. గవర్నర్ వ్యవ స్థను ఈ ముఖ్యమంత్రి ఏవిధంగా దుర్వినియోగం చేశా డు.. ఎంతగా అపహాస్యం చేశాడనేందుకు నేటి గవ ర్నర్ ప్రసంగమే నిదర్శనమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అన్నీ అబ ద్ధాలు చెబుతుంటే, ముఖ్యమంత్రేమో ఏదో సాధించిన ట్టు బల్లలు చరుస్తున్నాడు. ముఖ్యమంత్రి ఈ విధంగా ఒక కొత్త ట్రెండ్ సృష్టించాడు. బడ్జెట్ సమావేశాలు అంటే 5కోట్ల మంది రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచం లోని తెలుగువారు కూడా ఆసక్తిగా గమనిస్తారు. కానీ జగన్మోహన్‌రెడ్డి గవర్నర్‌తో చెప్పించిన అబద్ధాలు విన్నా క అందరూ



కిందపడి గిలగిల కొట్టుకునే పరిస్థితి వచ్చిందని బీటీ నాయుడు ఎద్దేవా చేశారు.

**బరితెగించి అవాస్తవాలు**

ఏ ప్రభుత్వమైనా విద్య, వైద్యరంగాలను ప్రోత్సహి స్తుంది. కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాథమిక విద్యను లేకుండా చేసింది. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర విద్యార్థులే దేశంలో చాలా తక్కువ ప్రతిభ చూపా రు. ఎక్కువ మంది ఉత్తీర్ణులైతే తర్వాత ఫీజు రీయింబ ర్స్‌మెంట్, ఇతర సౌకర్యాలు ఇవ్వాల్సి వస్తుందనే జగన్ ఇలా చేశాడు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అన్నాడు.

5వ జనవరి కూడా పోయింది.. జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. రాష్ట్రానికి ఒక్కపరిశ్రమ తీసు కొచ్చి, ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదు. అభివృద్ధి కార్య క్రమాలు పూర్తిగా కుంటుపడ్డాయి. గవర్నర్‌తో ముఖ్య మంత్రి 127పాయింట్లను 134పేజీల పుస్తకాన్ని ప్రజల కోసం చదివించే ప్రయత్నం చేశారు. శాసనసభ సాక్షి గా వ్యవస్థల్ని దుర్వినియోగం చేసింది కాక, బరితెగించి అవాస్తవాలు చెప్పడంతో తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్షం సమావేశాల్ని వాకౌట్ చేసింది. తర్వాతి రోజుల్లో సభ ద్వారా వాస్తవాల్ని ప్రజలముందు ఉంచే ప్రయత్నం చేస్తామని బీటీ నాయుడు తెలిపారు.

**జగన్‌రెడ్డి నవ్వుల పాలయ్యారు: భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి**

ప్రభుత్వంలో లేని గొప్పల్ని ఉన్నట్టుగా గవర్నర్‌తో అర్ధసత్యాలు, అసత్యాలు పలికించే ప్రయత్నంచేసి జగన్‌రెడ్డి నవ్వుల పాలయ్యారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి విమర్శించారు. విద్యా వ్యవస్థను పటిష్టపరిచినట్టు, నాడు-నేడు ద్వారా పాఠశాలల్ని ఆధునికీకరించినట్టు గవర్నర్‌తో చెప్పించారు. తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో నాడు-నేడు పథకం కింద ఎన్ని పాఠశాలలు కొత్తగా ఏర్పాటు చేశారో, ఎన్ని పాఠశాలలకు ఫర్నీచర్, ఇతర సామాగ్రి అందించారో ముఖ్యమంత్రి చెప్పాలి. ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమకు ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్ము అందలేదని, 4 విడతలకు గాను 3 విడతల సొమ్ము ఇచ్చి, ఒక విడత ఎగ్గొట్టారని నిరసన చేపట్టారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఎగ్గొట్టిన ఘనుడు జగన్ రెడ్డే. నాడు-నేడు, అమ్మఒడి పథకాలతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నట్టు చెప్పుకోవ డం సిగ్గుచేటు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల నుంచి



7.50లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యా రని రామ్‌గోపాల్ రెడ్డి తెలిపారు.

**సొంత జిల్లా రైతాంగాన్నే ఎక్కువగా నష్టపరిచాడు**

వ్యవసాయానికి సంబంధించి కూడా ఉద్యాన పంట ల సాగువిస్తీర్ణం పెరిగిందని చెప్పారు. 2019కి ముందు రాష్ట్రంలో డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు పాటించి సాగుచేసే రైతులకు 90శాతం సబ్సిడీపై పరికరాలు అందేవి. ఇప్పుడు అలా అందుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పగ లడా? పండ్లతోటల పెంపకం దారులకు గతంలో టీడీపీ ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలు అందించింది. జగన్‌రెడ్డి ఒక్క సంవత్సరమైనా రాయితీపై పండ్లమొక్కలు అందిం చాడా? కరువు మండలాలు ప్రకటిస్తే తనకు అవమా నమని భావించిన జగన్‌రెడ్డి సొంత జిల్లా కడపలోని రైతుల్ని దారుణంగా వంచించాడు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన పథకం నుంచి వైదొలిగిన ప్రభుత్వ నిర్వా కంతో రాయలసీమ రైతులే ఎక్కువగా నష్టపోయారు. గత 20ఏళ్లలో అత్యల్ప వర్షపాతం ఈఏడాది రాయల సీమలో నమోదైనా రైతులకు జగన్ ప్రభుత్వం ఎలాంటి సాయం అందించలేదు. 2019తర్వాత జగన్ ప్రభుత్వం ఒక్క ఎకరాకైనా అదనంగా నీరిచ్చిందా? పులివెందుల నియోజకవర్గంలో ఒక్క కాలువనైనా, ఒక్క కిలో మీటర్ అయినా పొడిగించాడా? జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని యువతను, సీపీఎస్ రద్దు అని ఉద్యోగుల్ని వంచిం చాడు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సమ యంలో ఆయనతో చెప్పించిన అబద్ధాలను ఎత్తిచూపే ప్రయత్నం చేసామని రామ్‌గోపాల్‌రెడ్డి చెప్పారు.

## మద్య నిషేధం హామీ ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలి: కంచర్ల శ్రీకాంత్

అసత్యాలను పుస్తకరూపంలో ముద్రించి మరీ జగన్‌రెడ్డి, గవర్నర్‌తో చదివించే ప్రయత్నం చేయడం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విమర్శిం చారు. 99శాతం హామీలు నెరవేర్చామని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి, మద్యనిషేధంపై ఏం చెబుతారు? ముఖ్యమంత్రిగా ఉన్న 5ఏళ్లలో దశలవారీగా మద్యా న్ని నిషేధిస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి, రాబోయే 25ఏళ్లలో మద్యం అమ్మకాలపై ఆదాయాన్ని తాకట్టుపెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చాడు. విషం కంటే దారుణమైన జే బ్రాండ్‌ల మద్యం అమ్మిస్తూ ఎన్నో కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా చేశాడు. నాడు-నేడు, అమ్మఒడి పేరుతో గవర్నర్‌తో చెప్పించినవన్నీ అబద్ధాలే. జీవో నెం-117 తీసుకొచ్చి, పాఠశాలల్ని విలీనం చేసి, నాడు-నేడు కింద అభివృద్ధి చేసి నట్టు చెప్పుకుంటున్నపాఠశాలల్ని కూడా నిరుపయోగంగామార్చారు.ఎంత మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమ య్యారో ముఖ్య మంత్రికి తెలియదా? అమ్మఒడి పథకంలో 83లక్షల మంది విద్యార్థులు ఎక్కడి నుంచి వచ్చారో చెప్పాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

**ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు**

కుప్పం నియోజకవర్గానికి హంద్రీ నీవా ద్వారా నీళ్లు ఇవ్వడానికి చంద్ర బాబు హయాంలో 87శాతం పూర్తైన పనుల్ని, తన ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఎందుకు పూర్తిచేయలేకపోయాడు? రైతు లకు మేలు చేశానని చెప్పుకునే ముఖ్య మంత్రి కుప్పం నియోజకవర్గ రైతులకు ఎందుకు నీరు ఇవ్వలేక పోయారు? కాలువల నిర్మాణం పేరుతో కమీషన్లు కొట్టేసి, చంద్రబాబు తన నియోజకవర్గానికి వస్తు న్నాడని తెలిసి, అప్పటికప్పుడు హడావుడిగా అనం తపురం వెళ్లాల్సిన నీటిని కుప్పానికి



తరలించే ప్రయత్నం చేసి విఫలమైంది నిజం కాదా? రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలకు అన్యాయం చేసి, ఎన్నాళ్లు అబద్ధాలు చెప్పి మోసగించే ప్రయత్నం చేస్తారని శ్రీకాంత్ నిలదీశారు.

**తరలిపోయిన 18 పరిశ్రమలు**

నిరుద్యోగులకు ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఇవ్వకుండా, చివరకు టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, పరిశ్రమలు కూడా తరలిపోయేట్టు చేశారు. ఎస్‌టీపీఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండి యా) ఇచ్చిన సమాచారం ప్రకారం ఒక్క విశాఖపట్నం నుంచే 18 కంపెనీ లు జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం నుంచి తరలిపోయాయి. టీసీఎల్, ఫాక్స్ కాన్, కియా అనుబంధ పరిశ్రమలు, రిలయన్స్ వంటి సంస్థలు ఈ ప్రభుత్వ తీరుతో విసిగిపోయి రాష్ట్రం నుంచి వెళ్లిపోయింది నిజం కాదా? జీతాలు పెంచకుండా అంగన్‌వాడీ సిబ్బందిని వేధిస్తున్నారు. సిద్ధం.. సిద్ధం అంటూ ముఖ్యమంత్రి ప్రజల సొమ్ముతో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశాడు. ఎన్నికల తర్వాత తాను రాష్ట్రం నుంచి వెళ్లిపోవడానికి సిద్ధం అని జగన్‌రెడ్డే చెప్పుకుంటున్నాడని శ్రీకాంత్ ఎద్దేవా చేశారు.

చైతన్యరథం



## జగన్‌కు ఇవే చివరి సమావేశాలు

**- అచ్చెన్నాయుడు**

అమరావతి: అసెంబ్లీకి వచ్చేముందు వెంకట పాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీలా ఒక స్థానానికి ఉదయం ఒకరిని, రాత్రికి మరొకరిని మార్చే పార్టీలు తెలు గుదేశం, జనసేన కావన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఒక అబద్ధాల కోరని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిల దీస్తామన్నారు. 'జగన్ ఇంటికి వెళ్లడానికి సిద్ధం గా ఉన్నారు. అందుకే సిద్ధంపేరుతో సభలు నిర్వ హిస్తున్నారు' అని ఎద్దేవాచేశారు. పులివెందుల లో గెలుపుపై జగన్ నమ్మకం కోల్పోయారని.. వ్యక్తిగతంగా కూడా ఆయనకు ఇవే చివరి సమా వేశాలన్నారు. డీఎస్సీ విషయంలో 5ఏళ్లుగా సీఎం తమని మోసంచేశారంటూ బాలకృష్ణకు నిరుద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. తెదే పా ప్రభుత్వం అధికారంలోకి రాగానేతప్పక న్యా యం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.





## అసెంబ్లీకి వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎక్కడిది

**- బాలకృష్ణ ఆగ్రహం**

అమరావతి: అసెంబ్లీకి వెళ్లే సభ్యులను అడ్డు కునే హక్కు పోలీసులకు ఎక్కడిదని టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీకి వచ్చేముందు సచివాల యం అగ్నిమాపక కేంద్రం వద్ద 'బైబై జగన్' అంటూ ప్లకార్డులు పట్టుకొని తెదేపా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. బారికేడ్లు అడ్డు పెట్టి పోలీసులు వారిని అడ్డుకోవడంతో నేతలు వాగ్వాదానికి దిగారు. జాబ్ క్యాలెండర్ విడుదల ఎప్పుడు? పోలవరం పూర్తి ఎక్కడా? అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాల కృష్ణ మాట్లాడుతూ పనైపోయిన వైకాపా ప్రభు త్వం గురించి ప్రత్యేకంగా చెప్పేందుకు ఏముం టుందని వ్యాఖ్యానించారు. తమను చూసి సీఎం జగన్ భయపడుతున్నారన్నారు. అసెంబ్లీకి వచ్చే నేతలను అడ్డుకునే కొత్త సంప్రదాయానికి వైకాపా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దుయ్య బట్టారు. అనంతరం బారికేడ్లను తోసుకుంటూ కాలినడకన అసెంబ్లీకి వెళ్లారు.







## నేటి నుంచి 'నిజం గెలవాలి'

**నాలుగు రోజులు భువనేశ్వరి పర్యటన**

**గుంటూరు, నరసరావుపేట, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల్లో..**

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో మనోవేదనతో గుండెపగిలి మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందించేందుకు ఆయన సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి పర్యటన మూడు రోజుల విరామం అనంతరం మంగళవారం తిరిగి ప్రారంభం కానుంది. కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, అండగా నిలిచేందుకు "నిజం గెలవాలి" పేరుతో భువనేశ్వరి పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు.

హఠాన్మరణం చెందిన టీడీపీ కార్యకర్తల కుటుం బాలను ఓదారుస్తూ. తోడుగా ఉంటా మంటూ భరోసా ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 6 నుంచి గుంటూరు, నరసారావుపేట, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటించ నున్నారు. నాలుగు రోజుల పాటు పర్యటన సాగనుంది. భువనేశ్వరి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను టీడీపీ ఖరారు చేసింది. 6 నుంచి ఈనెల 9 వరకు భువనేశ్వరి పర్యటన సాగనుంది.

**పర్యటన వివరాలు...**

6న మంగళగిరి నియోజకవర్గంలో..
7న తెనాలి, ప్రత్తిపాడు, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో..
8న తాడికొండ నియోజకవర్గంలో..
9న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు.

## దగా డీఎస్సీతో నిరుద్యోగులకు జగన్ ద్రోహం

- ఎన్నికల ముందు నోటిఫికేషన్ పేరుతో డ్రామాలు
- టీడీపీ పాలనలో పెట్టుబడులు, జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ మాఫియాలు
- ప్రభుత్వ తీరుపై బాలకృష్ణ ఆగ్రహం

అమరావతి: దగా డీఎస్సీల పేరుతో రాష్ట్రంలో నిరుద్యోగుల్ని మరోసారి మోసం చేయాలని సీఎం జగన్ చూస్తున్నారని.. ఆయన చర్యలను వారు నమ్మే పరిస్థితి లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం అసెంబ్లీకి వెళుతున్న బాలకృష్ణకు.. డీఎస్సీ విషయంలో 5 ఏళ్లుగా సీఎం తమని మోసం చేశారంటూ నిరుద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల ముందు చెప్పిన జగన్.. గత ఐదేళ్లుగా నిరుద్యోగుల్ని మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని.. డీఎస్సీ పేరుతో మరో మోసానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 21వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100తో మమ అనిపిస్తున్నారని. ఇది నిరుద్యోగులు, ప్రజలను మోసం చేయడం కాదా? అంటూ ప్రశ్నించారు. 23వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. దీనిపై నిరుద్యోగులు నాలుగేళ్లుగా పోరాడుతున్నా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందు మెగా డీఎస్సీ పేరుతో కేవలం 6100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం మెగా మోసం కాదా అని నిల దీశారు. మరోవైపు జగన్ సీఎం అయినప్ప టి నుంచిరాష్ట్రానికి పెట్టుబడలన్నవి కలగా మారాయన్నారు. ఈ పాలనలో ఉద్యోగాలు, పెట్టుబడులు కనిపించవు కానీ గంజాయి మాత్రం ఎక్కడ చూసినా దొరుకుతోందన్నా రు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండ టం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శ నం అని విమర్శించారు. జగన్ రాజకీయ కక్ష సాధింపుల కోసం పోలీసులను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యంగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాన్నారు. నిరుద్యోగుల్ని మోసం చేస్తూ.. రాష్ట్రాన్ని గంజాయిప్రదేశ్ గా మార్చిన జగన్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు.

# చంద్రన్న సభలకు పోటెత్తిన జనం





మాడుగుల, చింతపూడి నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన రా.. కదలిరా సభలకు జనం పోటెత్తారు. భారీగా పోటెత్తిన జనాన్ని మరింత ఉత్సాహ పరిచేలా చంద్రబాబు ప్రసంగాలు సాగాయి. మాడుగుల సభలో ఎండ కొంచెం ఎక్కువగానే ఉన్నప్పటికీ జనం మాత్రం చంద్రబాబు ప్రసంగం ముగిసే వరకు ప్రాంగణం నుంచి కదలలేదు. చంద్రబాబు మాటలు చివరివరకూ శ్రద్ధగా ఆలకించారు. చంద్రబాబు ప్రసంగానికి రెండు సభల్లోనూ జనం నుండి మంచి స్పందన వచ్చింది.

















ఓటు మన ప్రాథమిక హక్కు

# తిరుపతిలో ఓటు వినియోగంపై అవగాహన సదస్సులు

## కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు





[illegible]

# టీడీపీలోకి భారీగా చేరికలు



- అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాల్లో గట్టి దెబ్బ
- ఎన్నికల వేళ వైకాపాకి గట్టి షాక్ పరిటాల సునీత

[illegible]

# రాష్ట్ర భవిష్యత్‌కోసమే టీడీపీలో చేరికలు

## పుత్తా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



[illegible]

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారు

- వైసీపీని వీడి టీడీపీలో చేరడం శుభపరిణామం
- కమలాపురంలో పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

[illegible]



# జగ్గయ్య చెరువులో భూదందాలు: వర్మ

- వైసీపీ కౌన్సిలర్ల కబ్జాకు గురైన నిరుపేదల స్థలం



పిఠాపురం (చైతన్యరథం): [illegible]

[illegible]

# నయా నియంతలను మించిన రీతిలో జగన్ పాలన



- రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో నయా నియంతలను మించిన రీతిలో జగన్ పాలన కొనసాగుతోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. [illegible]

# నెల్లూరులో దోమల స్వైర విహారం

- కార్పొరేషన్ పట్టించుకున్న పాపాన పోలేదు
- బాలాజీ నగర్‌లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): [illegible]

# చీకటి చట్టాలతో భూములు దోచుకోవాలనుకుంటున్న వైసీపీ



- వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి పుట్టగతులుండవు
- టీడీపీ అధికారంలోకి రాగానే అప్రజాస్వామిక చట్టాల రద్దు
- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

గుడివాడ (చైతన్యరథం): [illegible]

# బీసీ సబ్‌ప్లాన్ నిధులను నిర్వీర్యం చేసిన ద్రోహి జగన్‌రెడ్డి

- నియోజకవర్గ టీడీపీ నాయకులు

పెదకూరపాడు (చైతన్యరథం): [illegible]



# సంపూర్ణ మద్యపానం ఎక్కడ జగన్ రెడ్డీ?

- ఓట్లు అడిగే నైతిక అర్హత జగన్ కు లేదు
- కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన



[illegible]

# కాసులకు కక్కుర్తిపడ్డారు... కమీషన్లకు అలవాటుపడ్డారు

- అందరూ మార్గాని ఎస్టేట్ వైపే చూసేలా అభివృద్ధి పనులకు శ్రీకారం
- అభివృద్ధి ముసుగులో ఎంపీ భరత్ రామ్ తెరచాటు వ్యాపారం
- మీడియాతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్



[illegible]

# పోటెత్తిన పల్లెబాట

- 30రోజుల పాటు ప్రజల్లోనే ప్రజలతోనే.
- వర్మ కుమార్ రాజా 'పల్లెబాట' ప్రారంభం



[illegible]

## కాగిత ఆధ్వర్యంలో 45 కుటుంబాలు టీడీపీలోకి..

[illegible]

# వైసీపీ అన్ని రంగాల్లో విఫలం

- దోచుకోవడం దాచుకోవడంపైనే శ్రద్ధ
- మండిపడ్డ చీరాల టీడీపీ నేత ఎంఎం కొండయ్య



[illegible]

## గన్నవరం టీడీపీలో భారీగా చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన యార్లగడ్డ వెంకట్రావు



[illegible]

## పేదలను ధనికులు చేయడానికే 'భవిష్యత్తు గ్యారంటీ'

### మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల (చైతన్యరథం):** మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి ఏజెండా"భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తీసుకొచ్చారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని, ప్రతి ఒక్కరూ "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలంటే నమోదు చేయించుకోవాలని, యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.



# ఆంధ్ర రైతుల నీటి హక్కులు కాపాడాలి

- కేఆర్ఎంబీని విజయవాడలోనే ఏర్పాటు చేయాలి
- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు



**విజయవాడ / హైదరాబాద్ (చైతన్యరథం):** కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని విశాఖపట్నం తరలించాలనే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ ప్రతిపాదన పై కె.ఆర్.ఎం.బి విముఖత వ్యక్తం చేసిందని, తాజాగా కేంద్ర జలశక్తి శాఖ వద్ద జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను కే.అర్.ఏం.బి చైర్మన్ శివ నందన్ కుమార్ వ్యతిరేకించారని,ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వం లో ప్రతినిధి బృందం సోమవారం ఉదయం హైదరాబాదు ఎర్ర మంజిల్‌లోని జల సౌదాలోని కే.అర్.ఎం.బి కార్యాలయంలో కే.అర్.ఎం.బి చైర్మన్ శివనందన్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లోని కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో అన్ని రకాల మానిటరింగ్‌లు చేయడానికి కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఏర్పడిందని, దీని ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయడానికి కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి ఆదేశాలకు అనుగుణంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018 జనవరిలో ఆంధ్రప్రదేశ్ లోని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి భవనాలను పరిశీలించటం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా జూన్ 2020లో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహాని విజయవాడలోనే కే.అర్.ఎం.బి కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి కి లేఖ రాస్తూ దాని ప్రతిని కే.ఆర్.ఎం.బి హైదరాబాద్ కు పంపటం జరిగిందని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో 2019 నవంబర్‌లోనూ 2020 ఆగస్టులోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయవాడలోనే కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాయడం జరిగిందని తెలియజేశారు. వీటికి విరుద్ధముగా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయంలో భాగముగా కార్యనిర్వాహక రాజధాని నెపంతో కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని, నిర్ణయం తీసుకోవడం సహేతుకము కాదని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేయవలసిన కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని కృష్ణా బేసిన్ దాటి కృష్ణా డెల్టాకు 400 కిలోమీటర్లు ఎన్.ఎస్.పి కి 700 కిలోమీటర్లు శ్రీశైలానికి 800 కిలోమీటర్ల దూరంలో గోదావరి బేసిన్ దాటి అవతల ఉన్న విశాఖపట్నంలో ఎలా ఏర్పాటు చేస్తారు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని ఇంటికి సాగనంపడమే లక్ష్యం



### శ్రేణుల చేరికల సభలో సత్యానందరావు
### 250 మంది తెలుగుదేశం పార్టీలో చేరిక
### పసుపు మయమైన వానపల్లి

**కొత్తపేట (చైతన్యరథం):** మండలం వానపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీతో పసుపుమైందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. వానపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి సత్యానందరావు పాల్గొన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం వానపల్లి గ్రామం నుండి జనసేన తరుపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేసిన సిద్ధబత్తుల సత్యనారాయణ, ఇళ్ల కృష్ణార్జునరావు (జనసేన), వాసంశెట్టి ధనరాజు, అప్పారి పల్లంరాజు, రాయుడు రత్నం రాజు, పట్టా ధర్మరాజు, ముళ్ల రాంబాబు, మట్టపర్తి సుబ్రహ్మణ్యం, సిద్దుల పళ్ళంశెట్టి, నేదునూరి దొరబాబు, గనిశెట్టి సత్తిపండు, చవ్వాకుల వెంకయ్య, అప్పారి రాజు, చీకరమిల్లి వెంకట్రావు గార్ల ఆధ్వర్యంలో 250 మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనూ, కొత్తపేట నియోజకవర్గంలోనూ వైసీపీని ఇంటికి సాగనంపడమే కార్యకర్తల లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని తెలిపారు. పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతూ అందరికీ పార్టీలో ప్రాముఖ్యత కల్పిస్తామని అన్నారు. వానపల్లి గ్రామం నుండి వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారంటే గ్రామం నుండి గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఏవిధమైన సందేహం లేదని, గెలిచిన తరువాత నా బాధ్యత నేను నిర్వర్తిస్తానని, వానపల్లి గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగుపెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ నాయకులు అలాగే వానపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.

### తెలుగుదేశం అధికారం చేపట్టాక
# 365 రోజులు అన్నా క్యాంటీన్

### రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు



జగ్గంపేట (చైతన్యరథం) : రేపు రాబోయే ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం తథ్యమని అప్పుడు 365 రోజులు 365 రోజులు జగ్గంపేట నియోజక వర్గం 4 మండలా ల్లోనూ రాష్ట్రంలోనూ అన్నా క్యాంటీన్‌లు తెరిచే ఉంటాయని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు అన్నారు. గత 53 వారాలుగా స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్న సంగతి విధితమే .. ఈ సోమవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు చాగంటి సత్యనారాయణమూర్తి వారి తనయుడు సాయి ఉదయ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలని ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి జ్యోతుల నెహ్రూ, జ్యోతున్ నవీన్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో పేదలు ఆకలి తీర్చుకుంటున్నారని అన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం తథ్యం జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా అవ్వడం తథ్యం 365 రోజులు జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల్లోనూ రాష్ట్రంలోనూ అన్నా క్యాంటీన్ లు ఏర్పాటుచేసి పేదల ఆకలి తీర్థం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, రేఖ బుల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, యి ప్పర్ల బాబి, వేములకొండ జోగారావు, రాయి సాయి, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, దేగల సత్తిబాబు, బొండా రాజేష్, పీలా మహేష్, కోడూరి రమేష్, ఎండి కాజా, అప్పన వీరబాబు, తుమ్మల కిషోర్, కొత్త నాగ పండు, ప్రేమ స్వరూప్ బుజ్జి, సుందరం, గారపాటి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లపై జగన్‌కు చిన్న చూపు

- అతనికి మాత్రం ఊరూరా ప్యాలెస్‌లు
- గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్

**గుంటూరు (చైతన్యరథం):** టిడ్కో ఇళ్లు పేదలను ఊరించి ఊసూరుమనిపిస్తున్నాయని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రారంభమై 70 శాతం పూరైన పనులను అర్ధాంతరంగా జగన్ రెడ్డి నిలిపి వేశారు. టిడ్కో ఇళ్లను వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొలిక్కి తేవడం పూర్తిగా వైఫల్యం చెందింది.పక్కా గృహాల కోసం సామాన్య,మధ్య తరగతి ప్రజల కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని అన్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వం లో పేద,మధ్య తరగతి ప్రజలకు నిరాశ,నిట్టూర్పే మిగిలిందన్నారు.ఒక్కో ఇంటికి లక్షల రూపాయలు అప్పులు చేసి డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు,ఇప్పుడు వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.జగన్ రెడ్డికి మాత్రం పులివెందులలో ప్యాలెస్,హైదరాబాద్ నివాసం లోటస్ పాండ్,చెన్నైలో కూడా ఒక ప్యాలెస్,రిషికొండపై ప్యాలెస్,తాడేపల్లి ప్యాలెస్,బెంగుళూరు ప్యాలెస్ లు అవసరమా అని ప్రశ్నించారు.

నా ప్యాలెస్ లు బాగుండాలి అని ప్రజల డబ్బుతో జల్సాలు చేస్తున్న జగన్ రెడ్డి కి ప్రజలు తగిన బుద్ది చెబుతారని పేర్కొన్నారు.జనం డబ్బుతో కట్టుకుంటున్న ప్యాలెస్ ఇంకాఇంకా బాగుండాలి కానీ,పేద,మధ్య తరగతి కోసం కట్టిన టిడ్కో ఇళ్లు మాత్రం పనికిరాకుండా పోవాలని జగన్ కంకణం కట్టుకు న్నాడనీ ఆరోపిం చారు.జగన్ పేదలపై ఎంత కక్షతో వ్యవహ రిస్తారో చెప్పేందుకు టిడ్కో ఇళ్ల రద్దే నిదర్శ నమన్నారు. జగన్ రెడ్డి సమీక్ష నిర్వహిం చినప్పుడలా త్వరిత గతిన పూర్తి చేయాలని జగన్ మాటలు చెప్పడ మే తప్ప సకాలంలో పూర్తి చేసి అప్పగించే ఆలోచన జగన్ రెడ్డికి ఏకోశానా లేదన్నారు.



# ఎన్డీయే కూటమికి 400 సీట్లు

## ప్రధాని మోదీ ధీమా

### మూడో విడత వెయ్యేళ్లు గుర్తుండేలా పాలనంటూ హామీ



ఢిల్లీ: వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తప్పవని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సొంతం భాజపాకే 370 పైగా సీట్లు వస్తాయన్నారు. [illegible]

# బలపరీక్ష నెగ్గిన చంపయి సర్కారు

గవర్నర్, బీజేపీపై హేమంత్ సోరెన్ విమర్శలు
ఆదివాసీలను అణగదొక్కుతున్నారని ఆరోపణలు



రాంచీ: జార్ఖండ్‌లోని చంపయి సోరెన్ ప్రభుత్వం అసెంబ్లీలో బల పరీక్షను సునాయసంగా నెగ్గింది. [illegible] 81 మంది ఎమ్మెల్యేలు ఉన్న జార్ఖండ్ అసెంబ్లీలో మెజార్టీకి 41 మంది అవసరం కాగా చంపయి సోరెన్ ప్రభుత్వానికి 47 మంది మద్దతుగా నిలిచారు. [illegible]

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

### బీజేపీ పాలిత రాష్ట్రాలకు దండిగా నిధులు - లోక్‌సభలో జీఎస్టీ బకాయిల చెల్లింపులపై రగడ



ఢిల్లీ: జీఎస్టీ బకాయిలు సహా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇతర నిధుల చెల్లింపులకు సంబంధించి సోమవారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. [illegible]

**దక్షిణాది రాష్ట్రాల సొమ్మును ఉత్తరాది రాష్ట్రాలకు పంచుతున్నారు: సిద్ధరామయ్య**

[illegible]

# మనీష్‌కు కస్టడీ పెరోల్



ఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో అరెస్టై జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ అగ్ర నేత మనీశ్ సిసోడియాకు కస్టడీ పెరోల్ దక్కింది. [illegible]

# పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే పదేళ్ల జైలు

సహకరించిన అధికారులకూ శిక్షార్హులే

లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం



అమరావతి,చైతన్యరథం: పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడాలనుకునేవారు తస్మాత్ జాగ్రత్త..! [illegible]

# మే నాటికి పూర్తిగా భారత్ బలగాల ఉపసంహారణ



మాలే: భారత్ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించడంలో మాల్దీవులు అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు ఏమాత్రం వెనక్కితగ్గడం లేదు. గత కొంత కాలంగా రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో మాల్దీవులు పార్లమెంట్‌లో ముయిజ్జు ప్రసంగిస్తూ తమ సార్వభౌమాధికారం విషయంలో వేరే దేశం జోక్యాన్ని తామెంత మాత్రం అనుమతించబో మని చెప్పారు. తమ దేశంలోని మూడు వైమానిక స్థావరాల్లో పని చేస్తున్న భారత బలగాలు ఒక దాంట్లో నుండి మార్చి 10వ తేదీలోపు వెళ్లిపోతాయని, మిగిలిన రెండు స్థావరాల్లో పనిచేస్తున్న భారత్ బలగాలు మే 10 నాటికి వైదొలుగుతాయని ముయిజ్జు తెలిపారు. బలగాల మోహరింపునకు సంబంధించి భారత్‌తో ఒప్పందాన్ని పునరుద్ధరించుకో లేమని చెప్పారు. ఈ బలగాల ఉపసంహారణపై రెండు దేశాలు ఒక అవగా హనకు వచ్చినట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి. మాల్దీవుల్లో మోహరించిన భారత బలగాలు... భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తుంటాయి. భారత యుద్ధ నౌకలు మాల్దీవుల ప్రత్యేక ఆర్థిక జోన్‌లో గస్తీకి సహకరిస్తాయి. భారత పశ్చిమ తీరానికి సమీపంలో ఉన్న లక్షదీవులకు కింద ఈ మాల్దీవులు ఉన్నాయి. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్లే కీలకమైన సముద్రమార్గం ఇక్కడకు సమీపంలోనే ఉంది. మాల్దీవులు చిన్న దేశం కావడంతో భారత్ ఎక్కువగా సాయం చేసింది. మాల్దీవుల్లో చైనా తిష్టవేయడం భారత భద్రతపై తీవ్ర ప్రభావం చూపించే ప్రమాదముందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# సిరియాలోని యుఎస్ బేస్‌పై డ్రోన్ దాడి.. ఐదుగురు మృతి



బీరూట్: తూర్పు సిరియాలోని అమెరికా స్థావరంపై రాత్రిపూట జరిగిన దాడిలో కుర్దిష్ నేతృత్వంలోని సిరియన్ డెమోక్రటిక్ ఫోర్సెస్‌కు చెందిన ఐదుగురు యోధులు మరణించారని ఓ యుద్ధ మానిటర్ సోమవారం తెలిపారు. "సిరియాలో అతిపెద్ద యుఎస్ నేతృత్వంలోని సంకీర్ణ స్థావరమైన అల్-ఒమర్ చమురు క్షేత్రంపై అర్ధరాత్రి తర్వాత జరిగిన డ్రోన్ దాడిలో ఎస్‌డిఎఫ్ ప్రత్యేక దళాలకు చెందిన ఐదుగురు సభ్యులు మరణించారు. సుమారు 20 మంది గాయపడ్డారు" అని బ్రిటన్ ఆధారిత మానవ హక్కుల అబ్జర్వేటరీ సిరియన్ అధిపతి రమీ అబ్దెల్ రెహ్మాన్ చెప్పారు. గాజాలో ఇజ్రాయెల్‌కు యుఎస్ మద్దతును వ్యతిరేకిస్తున్న ఇరాన్ అనుకూల యోధులు ఉన్న కూటమి ఆదివారం అల్-ఒమర్ చమురు క్షేత్రంలో యుఎస్ ఆక్రమణ స్థావరంపై డ్రోన్ దాడి చేసినట్లు పేర్కొంది. గత వారం చివర్లో సిరియా, ఇరాక్‌లపై అమెరికా దాడులు చేసిన తర్వాత అమెరికా స్థావరాలపై ఇరాన్ అనుకూల గ్రూపులు చేసిన మొదటి దాడి అని, స్థావరం లోపల ఉన్న యుఎస్ విభాగంలో దాడి జరిగిందని అబ్జర్వేటరీ ప్రతినిధి అబ్దెల్ రెహ్మాన్ చెప్పారు. జనవరి 28న జోర్డాన్‌లోని ఒక స్థావరంలోకి డ్రోన్ దూసుకుపోయింది, ముగ్గురు యుఎస్ సైనికులు మరణించారు. 40 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడికి ప్రతిగా ఇరాన్-మద్దతుగల దళాలపై వాషింగ్టన్ దాడి చేసింది. సిరియా, ఇరాక్‌లలో ఇరాన్‌తో అనుసంధానించ బడిన లక్ష్యాలపై అమెరికా శుక్రవారం ఏకపక్ష దాడులతో ప్రతిస్పందించింది. ప్రతీకార దాడులు కొనసాగుతాయిని పేర్కొంది. సిరియాలో యుఎస్ జరిపిన దాడుల్లో కనీసం 29 మంది ఇరాన్ అనుకూల యోధులు మరణిం చారని అబ్జర్వేటరీ పేర్కొంది. ఇరాక్, పొరుగున ఉన్న సిరియా ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ జిహాదీలతో పోరాడటానికి 2014లో యుఎస్ నేతృత్వంలో సంకీర్ణ కూటమిని ఏర్పాటు చేశారు.

# ఫిలిప్పీన్స్‌లో భారీ వరదలు

## - 20 మంది మృతి



మనీలా: దక్షిణ ఫిలిప్పీన్స్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కనీసం 20 మంది మరణించారని ప్రావిన్షియల్ డిజాస్టర్ ఏజెన్సీలు సోమవారం తెలిపాయి. దావావో డి ఓరో ప్రావిన్స్‌లో 13 మంది మరణించగా, ఇద్దరు తప్పిపోయారు, పొరుగున ఉన్న దావో డెల్ నోర్టేలో ఏడుగురు మరణించినట్లు విపత్తు ఏజెన్సీ అధికారులు తెలిపారు. ఈశాన్య రుతుపవనాలు, అల్పపీడన ప్రాంతం యొక్క ద్రోణి కారణంగా దక్షిణ మిండానావో ప్రాంతంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వరకు వర్షాలు కురిశాయి. ఫలితంగా ఘోరమైన వరదలతోపాటు కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ వరదలు కారణంగా 8,12,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు, వీరిలో సుమారు 85,000 మంది ప్రజలు తరలింపు కేంద్రాలలో ఆశ్రయం పొందారు. జనవరి మధ్యలో దక్షిణ ఫిలిప్పీన్స్‌లో భారీ వర్షాల కారణంగా వరదలు మరియు కొండచరియలు విరిగిపడటంతో 18 మంది మరణించారు. ఆగ్నేయాసియా దేశమైన ఫిలిప్పీన్స్‌లో కొండచరియలు విరగడం మరియు వరదలు సంభవించడం తరచుగా జరుగుతాయి. 7,600 కంటే ఎక్కువ ద్వీపాలతో కూడిన ద్వీప సమూహమైన ఈ దేశం సంవత్సరానికి 20 ఉష్ణమండల తుఫానులను ఎదుర్కొంటోంది.

# పాక్‌లో పోలీస్ స్టేషన్‌పై ఉగ్ర మూకల దాడి

## - 10 మంది పోలీసుల మృతి



కరాచీ: పొరుగుదేశం పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సార్వత్రిక ఎన్నికలకు మూడురోజుల ముందు పోలీసులే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. దేరా ఇస్మాయిల్ ఖాన్‌లోని చోద్వాన్ పోలీస్ స్టేషన్‌పై ఉగ్రవాదులు సోమవారం దాడి చేశారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించిన ఉగ్రమూకలు.. విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దాదాపు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులు పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించిన తర్వాత హ్యాండ్ గ్రనేడ్‌లను ఉపయోగించినట్లు స్థానిక అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. దీని వల్లనే ఎక్కువ నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. కాగా, గత కొన్ని రోజులుగా ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్థాన్‌లో ఉగ్రమూకలు రెచ్చిపోతున్న విషయం తెలిసిందే.



# న్యూజీలాండ్‌లో భారతీయుడి హత్య

వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌లో ఒక భారతీయుడు హత్యకు గురయ్యాడు. దునెడిన్‌లోని హిల్లరీ స్ట్రీట్‌లో ఇంటి ముందు ఉన్న అతడ్ని ఒక వ్యక్తి కత్తితో పొడిచి చంపాడు. మృతుడ్ని 28 ఏళ్ల గుర్జిత్ సింగ్‌గా గుర్తించారు. టెలికాం కంపెనీ కోరస్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. పంజాబ్‌లోని లూధియానాకు చెందిన గుర్జిత్ సింగ్‌ను న్యూజిలాండ్‌కు పంపేందుకు అతడి తండ్రి నిషాన్ సింగ్ తన గ్రామంలోని భూమిని అమ్మాడు. అయితే ఒక్కగానొక్క కుమారుడు ఆ దేశంలో హత్యకు గురైనట్లు తెలుసుకుని హతాశుడయ్యాడు. న్యూజిలాండ్‌కు చేరుకున్న తండ్రి, కుమారుడి మృతదేహాన్ని చూసి బోరున విలపించాడు. తమకు న్యాయం చేయాలని ఆ దేశ పోలీసులను కోరాడు. కాగా, తన భార్య న్యూజిలాండ్‌కు రానుండటం పట్ల గుర్జిత్ సింగ్ ఎంతో ఉత్సాహంగా ఉన్నాడని అతడి స్నేహితులు తెలిపారు. భార్యను క్వీన్స్‌టౌన్ వంటి ప్రదేశాలకు తీసుకెళ్లాలని భావించిన అతడ్ని హత్య చేయడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్జిత్ తండ్రికి సహాయం చేసేందుకు నిధుల సేకరణ చేపట్టారు. మరోవైపు గుర్జిత్ సింగ్‌ను హత్య చేసిన 33 ఏళ్ల అనుమానితుడ్ని న్యూజిలాండ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎందుకు హత్య చేశాడు అన్నదానిపై వారు దర్యాప్తు చేస్తున్నారు. అయితే నిందితుడి వివరాలు వెల్లడించలేదు.

# చిలీలో కొనసాగుతున్న కార్చిచ్చు..

## 115కు చేరుకున్న మృతుల సంఖ్య



చిలీ: చిలీ అడవుల్లో రగిలిన కార్చిచ్చు కొనసాగుతున్నది. దీనివల్ల మరణించిన వారి సంఖ్య 115 మందికి చేరుకున్నది. సుమారు 1600 ఇండ్లు దగ్ధమయ్యాయని అధికారులు తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరణాల సంఖ్య, దగ్ధమైన ఇండ్ల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ తెలిపారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు అసాధారణ రీతిలో పెరిగిపోయాయని చిలీ అంతర్గత వ్యవహారాల మంత్రి కరోలినా తోహా చెప్పారు. వాల్పారాయిసో ప్రాంత అడవుల్లో ప్రాణాంతక కార్చిచ్చు రగులుతున్నది. అయితే ప్రజలను తమ ఇండ్లలోనే ఉండాలని, అంబులెన్సులు, ఫైరింజన్లు, ఇతర ఎమర్జెన్సీ వాహనాల ద్వారా వారిని తరలిస్తామని చెప్పారు. కానీ ఎంత మంది మరణించారన్న సంగతి మాత్రం తోహా వెల్లడించలేదు. ఇదిలా ఉంటే ఈ ప్రాంతంలో అధికారులు ఎమర్జెన్సీ ప్రకటించారు. శుక్రవారం నుంచి మొదలైన కార్చిచ్చు వల్ల క్విల్పొ, విల్లా అలెమనా పట్టణాలకు సమీపంలోని అడవుల్లో కార్చిచ్చు రగులుకున్నదని తోహా చెప్పారు. అగ్ని కీలల వల్ల కోస్టల్ రిసార్ట్ టౌన్ వినా డీల్ మార్ చుట్టుపక్కల ఇండ్లు దెబ్బ తిన్నాయి. విల్లా ఇండెపెండెన్సియా ప్రాంతంలోని పలు బ్లాకుల్లో గల ఇండ్లు, దుకాణాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కార్లు పేలిపోవడంతోపాటు పగిలిన విండోలతో వీధుల్లో పడిపోయాయి. తాను 32 ఏండ్లుగా ఎప్పుడు కూడా ఇటువంటి పరిస్థితి చూడలేదని రొలాండో ఫెర్నాండేజ్ చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం సమీప కొండ వద్ద మంటలు చూశానని, కేవలం 15 నిమిషాల్లో మంటలు తమ ప్రాంతం అంతా వ్యాపించడంతో అందరూ ప్రాణ భయంతో పరుగులు తీశారు. తాను సంపాదించినదంతా బూడిదైందన్నారు. బాధితులను కాపాడేందుకు వాల్పారాసియో రీజియన్ పరిధిలో మూడు షెల్టర్లు ఏర్పాటు చేశారు. 19 హెలికాప్టర్లు, 450కి పైగా అగ్ని మాపక ఇంజిన్లను తీసుకొచ్చి మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నిస్తున్నారు.




సిద్ధమా?
నా ఎస్సీలు, నా ఎస్టీలంటూ
దళితులపై సాగిస్తున్న హత్యాకాండపై
దళితుల పథకాల కోతపై..
బహిరంగ చర్చకు సిద్ధమా?
సైకో పోవాలి
సైకిల్ రావాలి